## తెలుగును కాపాడుకుందాం

కేంద్రసాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత అంపశయ్య నవీన్



వివరాలు మెయిన్‌లో...


# ప్రజాపక్షం

# జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

గురువారం | 08 మే, 2025 | పేజీలు : 08


## సంక్షేమ పథకాలు ప్రజలకు
# సమర్థవంతంగా అందించాలి

* ధాన్యం కొనుగోళ్లు ప్రక్రియ వేగవంతం చేయాలి
* అన్నదాతలను ఆదుకునేలా ప్రభుత్వ చర్యలు
* ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించాలి

- రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** ప్రభుత్వ సంక్షేమ పథకాలు జిల్లా ప్రజలకు సమర్థవంతంగా అందేలా ప్రణాళిక బద్ధంగా అమలు చేయాలని రాష్ట్ర రవాణ, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. బుధవారం రాష్ట్ర మంత్రి వర్యులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ మనుచౌదరి, పోలీస్ కమిషనర్ అనురాధలతో కలసి జిల్లాలో అకాల వర్షాలతో నష్టపోయిన పంట నష్టం, సన్నబియ్యం పంపిణి, ఇందిరమ్మ ఇళ్లు, లబ్దిదారుల ఎంపిక, వేసవి కాలంలో దృష్ట్యా తాగునీటి సమస్యలు, విద్యుత్ సరాఫరా తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు ఈసందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో సామాన్య వ్యక్తులకు, ప్రతిపేదవారికి అభివృద్ధి,సంక్షేమ పథకాలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచితంగా సన్న బియ్యం సరఫరా, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ కిరణం తదితర పథకాలను పారదర్శకంగా అమలు చేయాలన్నారు. ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపికలో ప్రభుత్వానికి చెడ్డపేరు రాకుండ పేదలను, నిరుపేదలను లబ్దిదారులుగా ఎంపిక చేయాలన్నారు. ప్రకృతి చర్యలను మనం ఆపలేమని, ప్రకృతివైపరిత్యాల నుండి రైతుల్ని మనం కాపాడుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేసి రైతులకు త్వరగా పేమేంట్ జరిగేలా చూడాలన్నారు. అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండ వెంటనే రైస్‌మిల్లులకు తరిలంచాలన్నారు. ఆకాల వర్షాలతో రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. నష్టం వివరాలను త్వరగా ప్రభుత్వానికి పంపించాలన్నారు. వర్షాకాలంలో నకిలి విత్తనాలు, మార్కెట్లో చలామణి కాకుండ గట్టి నిఘా ఉంచాలన్నారు. ఆయిల్‌ఫామ్ జిల్లా రైతులకు వరమన్నారు. జిల్లాలో అయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణం జరుగుతున్నందున వ్యవసాయ, ఉద్యానవన, పంచాయితీరాజ్ శాఖల అధికారులు పెద్ద రైతులను ఒప్పించి అయిల్ ఫామ్ పంట పండించేలా మోటివేట్ చేసి జిల్లాను రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలుపాలన్నారు. డివిజన్ల వారిగా రైతులతో అయిల్‌ఫామ్ అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. నిర్మాణంలో ఉన్న పంచాయితీరాజ్, ఆర్‌అండ్‌బి ఇంజనీరింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని, పెయింటింగ్ వేయని అంగన్‌వాడీలకు సందేశాత్మకంగా,పిల్లలను ఆకుట్టుకునేవిధంగా రంగుల బొమ్మలతో పెయింటింగ్ వేయాలన్నారు. పదవతరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలో 90 శాతం మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించేందుకు వేదికను ఏర్పాటు చేయాలన్నారు. డబుల్‌లైన్ల రోడ్లక ఇరువైపుల ఈత, తాటి చెట్లు, ఇతర పండ్లును ఇచ్చే మొక్కలను నాటేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. తాగునీటికి ఇబ్బందికి కలుగుకుండ వచ్చే వేసవికి ఇప్పుడే ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. పర్యావరణానికి హానికల్గించే ప్లాస్టిక్‌కు బదులుగా స్టీల్, మట్టితో చేసిన బాటిల్స్, ప్లేట్లు, గ్లాసులు, కుండలను వినియోగించేలా ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు. ఈసమావేశంలో జిల్లా అడిషనల్ కలెక్టర్లు గరిమాఅగర్వాల్, అబ్దుల్ హామీద్, డిఆర్‌డిఓ ,డిపిఓ, డిఈఓ, డిఎస్‌ఓ,వ్యవసాయ,ఉద్యానవనశాఖ, మార్కెట్,విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.

## మహిళల సంక్షేమానికి పెద్దపీట

రూ47 లక్షల 6 వేల కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ
ఎంఎల్‌ఏ గండ్ర సత్యనారాయణ రావు



**ప్రజాపక్షం/చిట్యాల:** మహిళల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.మండల కేంద్రంలోని ఎమ్మెల్యే మినీ క్యాంప్ కార్యాలయంలో బుధవారం చిట్యాల మరియు టేకుమట్ల మండలలలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 47 మంది కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్దిదారులకు రూ 47లక్షల6వేల విలువగల చెక్కులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై అర్హులైన లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ పేదింటి ఆడపడుచులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే అన్నారు. పేద ప్రజల సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్టంలో మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో తాహాశీల్దారులు హిమాం బాబా, మాధవి, ఏఎంసి చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి, మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, కార్యదర్శి గడ్డం కొమురయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అల్లకొండ కుమార్, జిల్లా అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య, నాయకులు చిలుకల రాయకుమురు, టౌన్ అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ఆర్ ఐ రాజేందర్, మేదరి సతీష్, కాంగ్రెస్ నాయకులు,అధికారులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## కర్రిగుట్టలో ఎన్‌కౌంటర్

### 22మంది మావోయిస్టుల మృతి

కొనసాగుతున్న ఆపరేషన్ సంకల్ప్

18 మృతదేహాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు



వివరాలు మెయిన్‌లో...

## రైతుకు అందుబాటులో శాస్త్రవేత్తలు

కె.వి.కె మల్యాల సమన్వయకర్త డాక్టర్ మాలతి

**ప్రజాపక్షం/గూడూరు:**కృషి విజ్ఞాన కేం ద్రం మాల్యాల శాస్త్రవేత్తల మరియు జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా తెలంగాణ రాష్ట్రం ప్రారంభించబడిన వ్యవసాయ కార్యక్రమం రైతు ముం గిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని కె.వి. కె మల్యాల సమన్వయకర్త డాక్టర్ మాలతి జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు విజయనిర్మల డిహెచ్ ఎస్ ఓ మరి అన్న ఏడిఏ మహబేబాబాద్ అజ్మీర శ్రీనివాస్‌రావు అదేవిధంగా శాస్త్రవేత్తలు చే ఈ కార్యక్రమం ఘనంగా గూడూరు మండలం రైతు వేదికలో జరిగింది.బుధవారం మహబూబాబా ద్ జిల్లా గూడూరు మండల వడ్డెర గూడెం గ్రామంలొ జరిగిన రైతు ముంగిట్లో శాస్తవేత్తలు అనే కార్యక్రమానికి కె.వి.కె మల్యాల సమన్వయకర్త మాలతి మాట్లాడుతూ విత్తనాలు కోనుగోలు చేసేటప్పుడు తప్పకుండా మాన్యమైన ఎంపిక మరియు రసీదులను జాగ్రత్తగా భద్రపరచుకోవాలని తెలిపారు.అదే విధంగా వానకాలం పంటల ప్రణాళిక గురించి తెలపడం జరిగింది. డిహెచ్‌ఎస్‌ఓ ప్రత్యామ్నాయంగా ఆయిల్ ఫామ్ మరియు కూరగాయాలు సాగుపై దృష్టి సారించాలని తెలిపారు. రైతులు తమ పేరు మరియు ఫోన్ నెంబర్ తో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రైతు ఐడి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. అదేవిధంగా రైతుల తప్పకుండా సేంద్రియ ఎరువును వాడి పచ్చి రోట్టె పంటలు సాగు పెంపోందించాలని తెలిపారు.అదేవిధంగా శాస్త్రవేత్త క్రాంతి కుమార్ మాట్లాడుతూ రైతులు మట్టి పరీక్షలు తప్పకుండా చేయించుకోవాలని నాణ్యమైన విత్తన ఎంపిక జీవన ఎరువులు వాడకం మరియు అధిక సాంద్రత ప్రతి సాగుపై అవగాహన కల్పించారు శాస్త్రవేత్త రాంబాబు మాట్లాడుతూ మిర్చి సాగు యాజమాన్యం మరియు కూరగాయల పంటలో సాగు యాజమాన్యం అదేవిధంగా వివిధ రంగాల గురించి వివరించారు ఈకార్యక్రమంలో గూడూరు మండల వ్యవసాయ శాఖ అధికారి అబ్దుల్ మాలిక్ ఎంఈఓ రవికుమార్ ఉపాధ్యాయులు శ్రీనువాస్ విస్తరణాధికారులు మనోజ్ అలేఖ్య మధు విజయ్ తదితరులు పాల్గోన్నారు.

## జిల్లా కలెక్టరేట్‌లో చలివేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య బుధవారం ప్రారంభించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో వేసవికాలం దృష్ట్యా చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, ఇతర అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు,సిబ్బంది పాల్గొన్నారు.

## హసన్‌పర్తి ఎస్ఐ కుమారుడిని అభినందించిన సిపి



**ప్రజాపక్షం/హసన్ పర్తి :** హసన్ పర్తి సబ్ ఇన్స్పెక్టర్ దేవేందర్ కుమారుడు మాస్టర్ అక్షిత్ ను వరంగల్ పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్ అభినందించారు. రవీంద్ర నాథ్ ఠాగూర్ రాసిన వేర్ ది మైండ్ ఈజ్ విత్ అవుట్ ఫియర్అనే రచనను మూడు నిమిషాల పది సెకండ్లలో ఏడు బాషలల్లో అనర్గళంగా చెప్పి మాస్టర్ అక్షిత్ ఇండియా బుక్ అఫ్ రికార్డులో స్థానం సాధించారు. దీంతో ఇండియా బుక్ అఫ్ రికార్డ్స్ జారీ చేసిన ధ్రువీకరణ పత్రాన్ని బుధవారం వరంగల్ పోలీస్ కమీషనరేట్ లో మాస్టర్ అక్షిత్‌కు సిపిఅందజేసి అభినందించారు.

# త్వరితగతిన ధాన్యం కొనుగోలు

కేంద్రాల్లో కనీస వసతులు కల్పించాలి
ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్



**ప్రజాపక్షం/ నర్సంపేట :** రైతుల వరి ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేసేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని, కొనుగోలు కేంద్రాల్లో కనీస వసతులు ఏర్పాటు చేయాలని, కుంటి సాకులతో వరి ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా తాత్సారం చేయవద్దని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే మిల్లర్లపై, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. బుధవారం ఎంసిపిఐ(యు) నాయకులు నర్సంపేట మండలంలోని ఇటుకాలపెల్లి రెండు కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతుల ఇబ్బ ందులను, ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టించి పండించిన వరి ధాన్యాన్ని అమ్ము కోవ డానికి కనీస వసతులు లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సరైన విధంగా పంటలను ఆరబెట్టుకోవడానికి తూర్పార పట్టడానికి స్థలం లేక రోడ్డుపైనే వరిధాన్యాన్ని ఆరబోసుకొని గాలి దుమారం అకాల వర్షాలతో రైతులు పండించిన పంటను కాపాడుకోవడానికి అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తక్షణమే రైతులు పండించిన వరి ధాన్యాన్ని కుంటి సాకులు చెప్పకుండా రైతులకు సరిపడా గన్ని సంచులను ఇచ్చి కొనుగోలు చేసి రైస్ మిల్లర్ల వద్ద ఎలాంటి దోపిడి జరగకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రైతులను ఇబ్బందులకు గురి చేస్తే ప్రభుత్వ యంత్రాంగం తగిన విధంగా స్పందించకపోతే తగిన విధమైన పోరాట కార్యా చరణ తప్పదని హెచ్చరించారు. ప్రభుత్వ యంత్రాంగం ప్రచార ఆర్భాటాలు మాని క్షేత్రస్థాయిలో రైతులకు మేలు జరిగే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న, కుసుంభ బాబురావు, డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/నర్సంపేట:** నర్సంపేటలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలోని వేసవి ఉచిత శిక్షణా శిబి రంలో భాగంగా లీడ్ లైబ్రరీ ఆధ్వర్యంలో ఠాగూర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నర్సంపేట ఎంఈఓ కొర్ర సారయ్య హాజరై రవీంద్రనాథ్ ఠాగూర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగ ఆయన మాట్లాడుతూ రవీంద్రనాథ్ ఠాగూర్ భారతదేశ ప్రసిద్ధ కవి, రచయిత, సంగీతకారుడు, చిత్రకారుడన్నారు. భారత సాంస్కృతిక పునరుజ్జీవనానికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమైంద న్నారు. లీడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ఆంగ్ల అధ్యాపకులు కాసుల రవికుమార్ మాట్లాడుతూ ఠాగూర్ శాంతినికేతన్ అనే విశ్వవిద్యాలయాన్ని స్థాపించి విద్యకు కొత్త దిశను చూపారన్నారు. ఆయన రచనల్లో భారతీయ సంప్రదాయాలు, మానవతావాదం, ప్రకృతి ప్రేమ ప్రస్ఫుటంగా కనిపిస్తాయని, కేవలం కవిత్వమే కాదు, నాటకాలు, కథ లు, పాటల ద్వారా కూడా ఆయన తన సృజనాత్మకతను చాటారని అన్నారు. ఈ కార్యక్రమంలో వేసవి ఉచిత శిక్ష ణా శిబిరంలో బోధిస్తున్న ఉపాధ్యాయులు సుధాకర్, గోపాల్, రచ్చ శ్రీనివాస్, కృష్ణయ్య, విద్యార్థులు పాల్గొన్నారు

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** మండలంలోని పాలంపేట జిల్లా పరిషత్ పాఠశాలలో వారంతా పదో తరగతి వరకు కలిసి చదువుకున్నారు. ఆ తర్వాత ఉన్నత చదువుల రీత్యా వేరయ్యారు. దేశంలోని ఒక్కో ప్రాంతంలో ఒక్కో వృత్తిలో ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. బాల్య మిత్రులను మళ్లీ కలవాలన్న వీరంతా చరవాణికి పని చెప్పారు. అందుబాటులోని సామాజిక మాధ్యమాల ద్వారా అంతా ఒకచోటికి చేరారు. 30 ఏళ్ల ఆనందానికి బాల్యం నాటి జ్ఞాపకాలకు వేదికైంది ఈ పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఒక నిదర్శనంగా నిలిచింది. ఉమ్మడి వరంగల్ జిల్లా వెంకటాపూర్ మండల్ పాలంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1995–96 సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఒక చోట చేరి సందడి చేశారు. నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.అనంతరం అలనాటి ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఇటీవల మరణించిన పూర్వ విద్యార్థులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చింత నిప్పుల మొగిలి , రఘువీర్ శ్రీనివాస్ సురేందర్ మధుసూదన్ , సంపత్ దేవేందర్ రాజేందర్, విద్యార్థులు బుర సమ్మయ్య, అకినపల్లి నాగరాజు, రమేష్ ప్రసాద్ సతీష్ రాజిరెడ్డి ఆఫీస్ పాషా, శ్రీనివాస్, పాల్గొన్నారు.

## ఆధార్ కార్డ్ అప్డేట్ చేసుకుని ఉచిత బస్సు ఎక్కండి

**ప్రజాపక్షం/నెక్కొండ:** తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే మహిళలకు ఉచి తంగా బస్సు సౌకర్యం కల్పించారు. అయితే ప్రతి మహిళ బస్సులో ప్రయాణం చేసే సందర్భంలో తన ఆధార్ కార్డు చూపెట్టాలి కండక్టర్ కు ఉమ్మడి రాష్ట్రంలో ఆధార్ కార్డు పొందిన ప్రతి ఒక్కరు అప్డేట్ చేసుకొని తెలంగాణ రాష్ట్ర మని ముద్రించిన ఆధార్ కార్డును చూపెట్టాలని ఆర్టీసీ ఉన్నతా ధికారుల ఆదేశాలతో ప్రతిరోజు నిత్యం ప్రయాణించే మహిళలతో కండక్టర్లు చెబుతూ వస్తున్నారు కానీ నిర్లక్ష్యంగా మహిళలు ఇంతవరకు చేసుకోకపోవడం బాధాకరమని మానుకోట జిల్లా ఆర్టీసీ డిపో నుండి కేసముద్రం నెక్కొండ వరంగల్ వెళ్లే బస్సులోని కండక్టర్ శ్రీలత అన్నారు. ప్రభుత్వం ఆధార్ కార్డును ఉచితం



గానే అప్డేట్ చేయడానికి కొంత సమయం కేటాయించిందని కానీ నిర్లక్ష్యంగా ఎవరు చేపించుకోకపోవడం ఉన్నతాధికారులు మాకు మా పై అధికారులు ఆధార్ కార్డు అప్డేట్ చేసిన వారిని ఉచిత బస్సు సౌకర్యం ప్రయాణం కల్పించాలని ఆదేశించారని, కానీ మహిళలు ఆధార్ కార్డు అప్డే ట్ చేసుకోకుండానే బస్సుల్లో ప్రయాణం చేస్తున్నారని ఎంత చెప్పినా వినడం లేదని కొన్ని సం దర్భాలలో ప్రయాణికులు మాకు రేవంత్ రెడ్డి ఉచిత బస్సు సౌకర్యం కల్పించారు మీ సొమ్మేం పోతుంది అంటూ మా పైనే మాటలతో యుద్ధం చేస్తున్నారని కండక్టర్ శ్రీలత తన ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో ఆధా ర్ కార్డ్ అప్డేట్ చేసుకున్న వారిని బస్సులో ఎక్కాలని ఉచిత ప్రయాణానికి అనర్హులుగా ప్రభుత్వం ప్రకటించే ఆలోచన ఉందని సమాచారమని ఆమె అన్నారు. నిత్యం మానుకోట, కేసముద్రం, నెక్కొండ, వరంగల్, వెళ్లే బస్సులో 60 శాతం మహిళలు ఆధార్ కార్డు అప్డేట్ చేసుకోకుండానే ప్రయాణిస్తున్నారని అమె అన్నారు.

## 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె



**ప్రజాపక్షం/ నర్సంపేట :** మే 20వ తేదీన జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని, అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నర్సంపేట లోని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గంధం నరేందర్, మున్సిపల్ కమిషనర్‌లకు సమ్మె నోటీసును బుధవారం అందించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్‌టియు(న్యూ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మోడెం మల్లేశం, బిఆర్‌టియు రాష్ట్ర నాయకులు గోనె యువరాజు, కొల్లూరు లక్ష్మీనారాయణ, సిఐటియు జిల్లా నాయకులు హన్మకొండ శ్రీధర్, ఐఎఫ్టియు నాయకులు రాజేందర్, ఏఐఎఫ్‌టియు(న్యూ)నర్సంపేట పట్టణ నాయకులు బొల్లెన రమేష్, బాలకృష్ణ, శివ తదితరులు పాల్గొన్నారు.

## కరెంటులేక తాగునీటికి తంట్లాడుతున్న పనికర

**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పనికరలో గత మూడు రోజులుగా కరెంటు సరఫరా లేక తాగునీటికి తన్లాడుతున్న గ్రామవాసులు గత రెండు సంవత్సరాల క్రితం చెన్నారావుపేట మండలం అమీనాబాద్ సబ్ స్టేషన్కు మంచినీటి సరఫరా చేసే బావి విద్యుత్ కనెక్షన్ కలిపారు. దీంతో ఆ ప్రాంతంలో ఏ చిన్న సమస్య వచ్చినా తాగునీటికి తీవ్రమైన ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు, ఆ మండల విద్యుత్ సిబ్బంది ఈ మండలంలోని ఈ గ్రామస్తులకు తక్కువ పరిచయాలు ఫోన్ చేస్తే సరైన విధంగా స్పందించకపోవడం దీంతో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామస్తులు ఉన్నతాధికారులు పట్టించుకోని విద్యుత్ సరఫరా సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

## క్రిస్టియన్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ




**ప్రజాపక్షం/హనుమకొండటౌన్ :** గ్రేటర్ వరంగల్ క్రిస్టియన్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో బుధవారం హన్మకొండ పబ్లిక్ గార్డెన్ నుంచి పహెల్గాం అమరులకు, ప్రవీణ్ పగడాల సంస్మరణార్థం శాంతి ర్యాలీ నిర్వహించరు. గ్రేటర్ వరంగల్ క్రిస్టియన్ ఫెలోషిప్ చైర్మన్ బిషప్ డానియేల్ కళ్యాణపు ఈ ర్యాలిని ప్రారంభించారు. ర్యాలీ అంబేద్కర్ విగ్రహం మీదుగా కాళోజీ జంక్షన్, అమరవీరుల స్థూపం నుంచి కలెక్టరేట్ కార్యాలయం వరకు చేరుకుంది. ఈ సందర్భంగా ర్యాలీనుద్దేశించి చైర్మన్ బిష ప్ డానియేల్ కళ్యాణపు మాట్లాడుతూ పహెల్గాం అమరవీరులకు కుటుంబాలకు తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. దేశంలో శాంతిని నెలకొల్పాలని ఆకాంక్షించారు. గుర్తుతెలియని వ్యక్తులచే హత్యకు గురైన బ్రదర్ ప్రవీణ్ పగడాల కుటుంబానికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. క్రైస్త వులపై, మందిరాలపై జరుగుతున్న దాడులను ఆయన ఖండించారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ రెవరెండ్ కె.అశోక్ పాల్,పిఎస్‌పి అధ్యక్షులు డాక్టర్ ప్రవీణ్,కె. అబ్రహం,పిఆర్ సాల్మాన్,ఎన్. జాన్సన్ ప్రసాద్,మాజీ కార్పోరేటర్ బోడ డిన్న,బి.క్రిష్టోఫర్, పాల్, ఫ్రాంక్లిన్ సుధాకర్, మార్క్, రమేష్,నాథన్ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో కారొబార్ మృతి

**ప్రజాపక్షం/కమలాపూర్ :** కమలాపూర్ మండలంలోని కానిపర్తి గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ కారొబార్‌గా పనిచేస్తున్న సన్నపు ఆంజనేయులు గుండెపోటుతో మృతి చెందాడు. మండల అభివృద్ధి అధికారి గుండె బాబు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశా రు. అంత్యక్రియల కోసం రూ. 10 వేల ఆర్థిక సహాయం అందించారు. ఆయన మృతి పట్ల స్థానిక మాజీ సర్పంచ్ రవీందర్, పంచాయతీ సెక్రటరీతో పాటు గ్రామస్థులు, వివిధ పార్టీ నాయకులు పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

# డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ అల్లం అప్పయ్యకు మహాధర్నా వినతిపత్రం




**ప్రజాపక్షం/హనుమకొండ :** హనుమకొండ డిఎంఅండ్హెచ్ఓ డాక్టర్ అల్లం అప్పయ్యకు కలెక్టరేట్లో 20వ తేదీన హైదరాబాదులో మహా ధర్నా కార్యక్రమానికి వెళ్తున్నామని హనుమకొండ జిల్లా ఎఐటియుసి అధ్యక్షులు వేల్పుల సారంగపాణి ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చిన అందిం చారు. ఈ సందర్భంగా ఎన్హెచ్ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా మాట్లాడుతూ మే 20న ఉదయం 10 గంటలకు ఇందిరా పార్క్ వద్ద ఏఐటియూసి ఆధ్వర్యంలో ఉద్యోగుల హక్కుల సాధనకై నిర్వహించే ఇందిరా పార్క్ మహా ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎన్హెచ్ఎం ఉద్యోగులకు పిలుపునిచ్చారు. ఎన్హెచ్ఎంలో 78 క్యాడర్స్ లో పని చేస్తున్న 17,541 ఉద్యోగులను ఉద్యోగ భద్రత కల్పించాలని, హెల్త్ కార్డు, హెల్త్ ఇన్సూరెన్స్, ఎన్హెచ్ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు 61 సంవత్సరం దాటిన వాళ్ళందరికీ నెలకు రూ. 25,000 పెంచిన ఇచ్చి రిటర్మెంట్ బెనిఫిట్స్ 10 లక్షలు వర్తింపచేయాలని కోరారు. ఎన్హెచ్ఎం ఆల్ క్యాడర్స్ ఉద్యోగుల సమస్యల శాశ్వత పరిష్కారం కొరకు ఒక్కరోజు మహాధర్నా హైదరాబాద్ ఇందరా పార్క్ ఉద్యోగులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ హానుమకొండ జిల్లా అధ్యక్షులు బత్తుల విష్ణుమూర్తి, ఎఐటియుసి హనుమకొండ జిల్లా సమితి సభ్యులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బాటసారులకు మజ్జిగ పంపిణీ



**ప్రజాపక్షం/వరంగల్టౌన్ :** వేసవి ఎండతీవ్రత దృష్ట్యా బాటసారులకు దాహార్తి తీర్చడమే కాకుండా ఎండవేడిమిని నియంత్రించే మజ్జిగ ను ఆంధ్ర విద్యాభి వర్ధిని (ఎవివి) విద్యాసంస్థ ఎదుట వాకర్స్ అసోసియేషన్ ప్రారంభించింది. నెలరోజుల పాటు మజ్జిగ పంపిణీ చేసే కార్యక్రమాన్ని బుధవారం వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు,సుధాప్లాస్టిక్స్ అధినేత మామిడాల సుధాకర్ ప్రారంభించారు. మజ్జిగ పంపిణీకి అవసరమయిన పదార్థాలను ప్రముఖ వ్యాపారవేత్త కొమురవెల్లి రవి సుజాత దంపతులు విరాళంగా అందజేశారు. ఉదయం 11 గంటల నుండి సుమారు మూడు గంటల పాటు బాటసారులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నగర ప్రముఖులు ఉప్పుల అనీల్ కు మార్, పరేశ్ , ఎవివి రిటైర్డ్ లెక్చరర్ వాసుదేవ్, ఉపాధ్యాయినిల తో పాటు సీనియర్ పాత్రికేయులు పిన్నా శివ కుమార్ పాల్గొని మజ్జిగ వితరణ చేశారు.

# రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలి:కలెక్టర్



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** మంగళవారం కురిసిన అకాల వర్షం నేపథ్యంలో రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తహశిల్దార్‌లను అప్రమత్తం చేశారు. మున్ముందు అకాల వర్షాల వల్ల ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా కేంద్రాలలో ఉన్న ధాన్యం త్వరగా మిల్లులకు తరలించాలన్న కలెక్టర్ ఆదేశాల మేరకు తేమ శాతం వచ్చిన వరి ధాన్యాన్ని తూకం జరిపి నిర్ణీత రైస్ మిల్లులకు తరలించేలా తహశిల్దార్లు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ప్రణాళికాబద్దంగా వ్యవహరిస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేస్తున్నారు.

# 4లేబర్ కోడ్‌ల అమలుకు వ్యతిరేకంగా పోరాడుదాం

## సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాపర్తి రాజు, విజేందర్

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం అవలంబించే కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, లేబర్ కోడ్‌ల రద్దును కోరుతూ మే 20న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో అన్ని రంగాల కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాపర్తి రాజు, సుంచు విజేందర్ కార్మికులకు పిలుపునిచ్చారు. బుధవారం వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులకు, జిల్లా కార్యాలయాలలో మే 20 జరిగే సార్వత్రిక సమ్మె నోటీసులను అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక ఐక్యపోరాటాలను ఉద్ధృతం చేస్తూ జాతీయ స్థాయిఓ కార్మిక సంఘాలు ఇచ్చిన మే 20న దేశ వ్యాప్త సమ్మెను కార్మికవర్గ కర్తవ్యంగా భావించి ప్రతి కార్మికుడు సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి అన్నబోయిన రాజు, జోగు ప్రకాశ్, మల్లేష్‌రాజ్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల కార్మికులకు విశ్రాంతి గదులు ఏర్పాటు

## జీఎం రాజేశ్వర్ రెడ్డి



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** మహిళ కార్మికుల సౌకర్యార్థం విశ్రాంతి గదులను ఏర్పాటు చేసినట్లు భూపాలపల్లి ఏరియా సింగరేణి జిఎం ఏ రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. కేటీకే5 ఇన్‌క్లైన్‌లో మహిళా విశ్రాంతి గదుల ప్రారంభోత్సవం కేటీకే5 ఇన్‌క్లైన్ లో మహిళా ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విశ్రాంతి గదులను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏరియా జనరల్ మేనేజర్ ఏ.రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని గదులను ప్రారంభించారు. ప్రస్తుతం కేటీకే5 ఇన్‌క్లైన్ లో మహిళలు మొత్తం35 మంది ఉన్నారని వారిలో ఆధికారినిలు 7, సూపర్ వైజర్స్ 6, టెక్నీషియన్స్ 7, జనరల్ మజ్దూర్ బద్లీ వర్కర్13 ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సింగరేణి సంస్థలో భూగర్భ గనులలో కేటికే 5 ఇన్‌క్లైన్ లో మహిళా ఉద్యోగుల తో 3 సీమ్‌లోని ఎస్ఎస్15 డిస్ట్రిక్ట్ ను మొదటి షిఫ్టులో నడిపేలా ప్రణాళిక రూపొందించబడిందని, ఇందులో మహిళా కార్మికుల భాగస్వామ్యం పెరిగే దృష్ట్యా, వారి సౌకర్యార్థం ప్రత్యేకంగా మహిళా విశ్రాంతి గదులు ఏర్పాటు చేయడం జరిగింది అని, మహిళా ఉద్యోగుల శ్రేయస్సు, సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేసిన ఈ గదులు వారి ఉద్యోగ జీవితాన్ని మరింత సౌకర్యవంతంగా, సురక్షితంగా మార్చడంలో సహాయపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం ఎస్.కవీంద్ర, కేటీకే1 గ్రూప్ ఏజెంట్ జె. వెంకటరమణ, పర్సనల్ మేనేజర్ కే మారుతి, గని మేనేజర్ జకీర్ హుస్సేన్, అధికారులు, గుర్తింపు సంఘ పిట్ సెక్రెటరీ దోర్నాల తిరుపతి, ప్రాతినిథ్య సంఘ పిట్ సెక్రెటరీ చుంచుల గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

# కోర్టుకు హాజరైన తెలంగాణ ఉద్యమ కారులు



**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** తెలంగాణ ఉద్యమ కేసులో కోర్టుకు తెలంగాణ ఉద్యమ కారులు హాజరయ్యారు.తెలంగాణ ఉద్యమం సమయంలో 2014 జూన్ 1 నాడు కలెక్టర్ బంగ్లా ఎదురుగా ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని ధ్వంసం చేసిన ఘటనలో సుబేదారి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశారు. ఈ కేసులో భాగంగా బుధవారం హనుమకొండ జిల్లా మూడవ ఎంఎం కోర్టు లో ఉద్యమ కారులు జోరిక రమేష్, బోడ డిన్న, చాగంటి రమేష్ లు జడ్జి ముందు హాజరు అయ్యారు. తదుపరి కేసు విచారణ నిమిత్తం 11 జూన్ 2025 కి జడ్జి వాయిదా వేశారు. ఉద్యమ కారుల పక్షాన లీగల్ సెల్ న్యాయవాదులు గుర్రాల వినోద్,మోలుగురి రంజిత్, శ్రీరాం కిరణ్, నాయిని రవి, జాషువా వకాల్తా పుచ్చుకున్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జోరిక రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమ కేసులు ఎత్తి వేస్తా అని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఉద్యకారులను నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చి, పెండింగ్ కేసులు ఎత్తి వేయాలని జోరిక రమేష్ డిమాండ్ చేశారు,

# ఈ పాస్ యంత్రాల పంపిణీ



**ప్రజాపక్షం/జనగామ టౌన్:** జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధ్యక్షతన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్‌హాల్‌లో సీఐఎల్ కంపెనీ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ పాస్ యంత్రాల పంపిణి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 249 ఎరువుల డీలర్లకు యంత్రాల పంపిణి జరుగుతుందని దీనిలో భాగంగా డీలర్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటించాల్సిన విషయాలను, సూచనలను తెలియజేశారు. స్టాక్‌బోర్డ్ ఖచ్చితంగా ప్రదర్శించాలని, రైతులకు ఇబ్బంది లేకుండా సమన్వయంతో వ్యాపారం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి రామారావు నాయక్, వసంత సుగుణ, నిర్మల, సీఐఎల్ ప్రతినిధులు శ్రీధర్‌రెడ్డి, డీలర్‌లు పాల్గొన్నారు.

# నిరుపేదలైన అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు

## గృహ నిర్మాణ కార్పోరేషన్ ఎండీ విపి. గౌతమ్

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** నిరుపేదలనై అర్హులకు ఇందిరమ్మ ఇళ్లను అందించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యమని గృహ నిర్మాణ కార్పోరేషన్ ఎండీ విపి. గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, జేసి పింకేష్‌కుమార్‌తో కలిసి ఆయన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, అలాగే దరఖాస్తుదారుల పరిశీలన ప్రక్రియపై అన్ని మండలాల ఎంపీడీవోలు, ఏఈలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఎండీ గౌతమ్ మాట్లాడుతూ లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలన్నారు. ఎప్పటికపుడు సర్వే చేసిన వివరాలను ఆన్‌లైన్‌లో నమోదుచేయాలన్నారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ పీడీ మాతృనాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీవో గోపిరాం, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చైతన్యకుమార్, అన్ని మండలాల ఎంపీడీవోలు, ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులను చెల్లించాలి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు చెల్లించాలని టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇమ్మడి అశోక్, ఆడిట్ కన్వీనర్ శేషగిరి రావు అన్నారు. బుధవారం వారు మాట్లాడుతూ న్యాయంగా రావాల్సిన డీఏలు ప్రకటించాలని, దాచుకున్న జీపీఎఫ్ జీఎల్ఐసీ నగదును అవసరాలకు ఇవ్వాలన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి క్యాబినెట్ సబ్ కమిటి లేదా సీఎం ఐకాస ప్రతినిధులతో సమావేశం నిర్వహించి సమస్యలు పరిష్కరించాలన్నారు.

# ఘనంగా వాసవిమాత జయంతి

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** ఆర్యవైశ్యుల ఇలవేల్పు వాసవిమాత జయంతి వేడుకలు ఆర్యవైశ్య సం ఘం ఆద్వర్యంలో కన్నుల పండుగగా నిర్వహించడం జరిగింది. బుధవారం మహిళలు వాసవిమాతను కొలుస్తూ జయంతి వేడుకలను జరుపుకున్నారు. వాసవి మాతను పూజిస్తే క ష్టాలు తొలగిపోతాయని ఆర్యవైశ్యులు భావిస్తారు. ఈ జయంతి వేడుకలలో మండలానికి చెందిన ఆర్యవైశ్యులు, మండలశాఖ, గ్రా మశాఖ, అనుబంధ సంఘాల నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండల కేంద్రంలోని వాసవి మాత జయంతి సందర్భంగా బుధవారం మండల ఆర్యవైశ్యులు స్థానిక వాసవి మాత ఆలయంలో పూజలను ఘనంగా నిర్వహించారు. నూతనంగా ఏర్పాటైన దేవరుప్పుల ఆర్యవైశ్య మండల పీఎస్‌టీలు ప్రెసిడెంట్ ఇరుకుల శ్రీనివాస్, సెక్రటరీ శ్రీనివాస్, కోశాధికారి సంతోష్, రామయ్య, సత్యనారాయణ, శ్రీధర్, మల్లిఖార్జున్, నరసయ్య, రామనారాయణ, శ్రీరంగం, నరసయ్య, సందీప్, గౌతం, మహిళలు పాల్గొని పూజాలను ఘనంగా నిర్వహించారు.

# భారత సైన్యం ఎప్పుడు పిలిస్తే అపుడే వెళ్లడానికి సిద్ధమవ్వాలి

## విశ్రాంత సైనిక దళం

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** పహల్గాంలో జరిగిన పాశవిక చర్యకి ప్రతికార చర్యగా భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ లో భాగంగా బుధవారం 9 ఉగ్రస్థావరాలపై దాడిచేసి మట్టుపెట్టడం భారత వీర సైన్యానికి విజయకేతం తెలియజేస్తూ, భారత సైన్యం ఏ పరిస్థితులలోనైనా మా యొక్క అవసరం ఉందని భావిస్తే తప్పనిసరిగా సేవలను అందిస్తామని విశ్రాంత ఆర్మీ సైనికుడు, రాష్ట్ర విశ్రాంత ఆర్మీ సైనికుల సమాఖ్య అధ్యక్షుడు మాచర్ల బిక్షపతి తెలిపారు. బుధవారం సందర్భంగా వారు మాట్లాడారు. ఆయుష్మాన్ హాస్పిటల్ ఎండీ జైన రమేష్, విశ్రాంత సైనికుల జిల్లా సమాఖ్య అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, కోశాధికారి యూసుఫ్, విశ్రాంత సైనికులు కుమార్, వెంకన్న, ప్రభాకర్, పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** స్థానిక అంబేద్కర్ స్టేడియంలో భూపాలపల్లి పోలీసు వారి ఆధ్వర్యంలో సైబర్ నేరాలపైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఎస్ఐ సాంబమూర్తి తెలిపారు. సైబర్ జాగృతి దివస్ ప్రోగ్రామ్ సందర్భంగా స్థానిక అంబేద్కర్ స్టేడియం నందు భూపాలపల్లి పోలీసు వారి ఆధ్వర్యంలో సైబర్ నేరాలపైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్ట్ టైం టాస్క్ బేస్డ్ ఇన్వెస్ట్మెంట్ మోసాలు, జాబ్ ఫ్రాడ్స్, ఆన్ లైన్ సారీ షాపింగ్ మోసాలు, నకిలీ ఇన్స్టాగ్రామ్ చీరలు, వస్త్రల పేజీలు, నకిలీ నంబర్ ప్లేట్ సంబంధిత వెబ్ సైట్ మోసాలు వంటి వాటి గురించి ప్రజలలో అవగాహణను కల్పించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి పోలీస్ స్టేషన్ అడ్మిన్ ఎస్సై సాంబమూర్తి ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఎస్ఐ మాట్లాడుతూ, సైబర్ నేరాలపై యువత అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

## అంగన్‌వాడీలకు ఎలక్ట్రికల్ స్కూటీలను అందజేసిన ఎమ్మెల్యే గండ్ర



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి** బుధవారం భూపాలపల్లి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అంగన్వాడి సూపర్వైజర్లకు ఎలక్ట్రికల్ బైక్ లను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అందజేశారు. ఈసీఐఎల్ హైదరాబాద్ సిఎస్ఆర్ ఫండ్స్ తో జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు మొత్తం 20, భూపాలపల్లి నియోజకవర్గానికి 14 రాగా, అట్టి బైకులను అంగన్వాడీ సూపర్వైజర్లకు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూ మల్లేశ్వరి, సూపర్వైజర్లు అరుణ, జయప్రద, సరోజన, మాధవి సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# యువత బెట్టింగ్‌లకు దూరంగా ఉండాలి

### ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** క్రికెట్ బెట్టింగ్‌లకు దూరంగా యువత ఉండాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్టన్ గ్రౌండ్‌లో ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీల బహుమతి ప్రధాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పల్లాను ఫౌండేషన్ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం పల్లా మాట్లాడుతూ ఎర్త్ ఫౌండేసన్ ఆధ్వర్యంలో చక్కటి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. జనగామ యువత ఆటల పోటీలలో చాలా ఉత్సాహంగా పాల్గొంటారన్నారు. యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్‌కు దూరంగా ఉండాలన్నారు. అనంతరం విజేతలకు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి బహుమతులు అందజేశారు.

## ప్రవీణ్ కుటుంబానికి అండగా ఉంటా : ఎమ్మెల్యే పల్లా



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** బీఆర్ఎస్ నాయకుడు ప్రవీణ్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని ఆయన ఆకస్మిక మృతి తీరని లోటని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ధర్మకంచలో జరిగిన పానుగంటి ప్రవీణ దశదిన కర్మ కార్యక్రంలో ఎమ్మెల్యే పల్లా పాల్గొని ప్రవీణ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఎమ్మెల్యే రూ.2లక్షలు, పట్టణ అద్యక్షులు తాళ్ల సురేష్ రెడ్డి రూ.1లక్ష, పలువురు నాయకులు ఆర్థిక సహాయాన్ని డిజిటల్ చెక్కు రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

## కాళేశ్వరం ఆలయంలో కమిషనర్ ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలోని సరస్వతి పుష్కరాల పనుల పరిశీలనలో భాగంగా బుధవారం దేవాదాయ,ధర్మాదాయ శాఖ కమీషనర్ వెంకట్ రావు కాళేశ్వరం ఆలయాన్ని సందర్శించి కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన రాజగోపురం వద్ద ఆయనకు ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ఆయనకు ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందించగా ఆలయ ఈఓ మహేష్ స్వామి వారి శేష వస్త్రలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రీజనల్ జాయింట్ కమిషనర్ రామకృష్ణారావు, ఉప కమిషనర్ సంధ్యారాణి, సహాయ కమిషనర్ సునీత, దేవాదాయ పరిశీలకులు కవిత, ఆలయ పర్యవేక్షకులు బుర్రి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా కటుకం అశోక్



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** జిల్లా ఫర్టిలైజర్ అండ్ పెస్టిసైడ్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గా న్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా శాఖ అధ్యక్షులుగా మహాదేవపూర్ కు చెందిన కటుకం అశోక్ ఏకగ్రీవంగా నియమితులయ్యారు. భూపాలపల్లి నూతన జిల్లాగా ఏర్పడిన తర్వాత మొదటిసారిగా కాటారం సబ్ డివిజన్ లోని ఐదు మండలాలకు చెందిన ఫర్టిలైజర్స్ అండ్ వ్యాపార స్తులకు మొదటిసారిగా జిల్లా శాఖ అధ్యక్ష పదవి లభించడం పట్ల ఈ ప్రాంత వ్యాపారస్తులందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. మహాదేవపూర్ కు చెందిన కటుకం అశోక్ కాంగ్రెస్ పార్టీలో ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కటకం మహేష్ ఏకగ్రీవంగా జిల్లా అధ్యక్ష పదవికి ఎన్నికవడం పట్ల కాటారం సబ్ డివిజన్లోని వ్యాపారస్తులందరూ హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## పాలకుర్తి ఉన్నత పాఠశాలలో యంగ్ ఇండియా సమ్మర్ క్యాంప్

**ప్రజాపక్షం/పాలకుర్తి:** రాష్ట్ర విద్యాశాఖ ఆదేశానుసారం వేసవికాలంలో విద్యార్థుల అభ్యసనను కొనసాగించడానికి పిల్లల్లో ఆత్మవిశ్వాసం, సామాజిక నైపుణ్యాలు, శారీరక ధృఢత్వం, మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడానికి యంగ్ ఇండియా సమ్మర్ క్యాంప్‌ను పాలకుర్తి ఉన్నత పాఠశాలలో ఈనెల 8వ తేదీ నుండి 25వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు పాఠశాల హెచ్ఎం శోభారాణి తెలిపారు. కావున 6 నుండి 18 సంవత్సరాలలోపు విద్యార్థులందరు ఈ సమ్మర్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## కన్నుల పండువగా శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి జయంతి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి జయంతి మహోత్సవం బుధవారం మండల కేంద్రంలో మండల మహిళ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కుంకుమ పూజలు, వడిబియ్యం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ప్రసాద్, గ్రామ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాపాక రఘు, ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

## మహాత్మ హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో ఎస్ఎస్‌సి విద్యార్థులకు సన్మానం

**ప్రజాపక్షం/పాలకుర్తి:** 10వ తరగతి 2025లో పాసైన వావిలాల ప్రభుత్వ, ప్రైవేటు విద్యార్థులందరికీ మహాత్మ హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకులు గంటా రవీందర్ ఆధ్వర్యంలో పాఠశాల హెచ్ఎం, ఎంఈవో పోతుగంటి నర్సయ్య అధ్యక్షతన ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానం సాధించిన శృతి (562 మార్కులు)కి రూ.6వేలు, రెండవ స్థానం సాధించిన షీలా వైష్ణవి (557 మార్కులు)కి రూ.5 వేలు, మూడవ స్థానం సాధించిన శ్రీనిధి (525 మార్కులు)కి రూ.4వేలు అందజేశారు. అదేవిధంగా శాలువాలతో విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ సంతోష్‌రెడ్డి, హెచ్ఎం నర్సయ్య, ఉపాధ్యాయులు వరప్రసాద్, కొండయ్య, షీలా, లింగయ్య, కుమారస్వామి పాల్గొన్నారు.

## వల్మిడి ఆలయ హుండీ ఆదాయం రూ.97,143

**ప్రజాపక్షం/పాలకుర్తి:** వల్మిడి శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.97,143 వచ్చినట్లు ఈవో సల్వాది మోహన్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. 2025 మార్చి 21 నుంచి మే 7 వరకు భక్తులు హుండీలో సమర్పించిన కానుకలు, 48 రోజుల ఆదాయాన్ని బుధవారం ఆలయంలో దేవాదాయ దర్మాదాయ శాఖ అధికారి ఉప్పలమ్మ, టెంపుల్ ఈవో, కెకే రాములు పర్యవేక్షణలో లెక్కించారు. హుండీ లెక్కింపులో ఆలయ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలుంటే తక్షణమే సంప్రదించాలి

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** స్టేషన్‌ఘనపూర్ టౌన్ సబ్‌స్టేషన్ పరిధిలో రాత్రి అధిక గాలి, వర్షం, ఉరుములు, మెరుపులు ఉన్నందున మీ ప్రాంతాలలో విద్యుత్ వైర్లు తెగిపడి ప్రమాదకరంగా ఉన్నా ఏదైనా విద్యుత్ సమస్య ఉంటే తక్షణమే ఏఈకి 94408 11381 నెంబర్‌కు ఫోన్ చేయాలని విద్యుత్ అధికారులు తెలిపారు. అదేవిధంగా ఘనపూర్ సబ్‌స్టేషన్ నెం: 9491075085, తాటికొండ సబ్‌స్టేషన్ నెం : 94910 75087 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

## ప్రమాదాలు నివారించే సూచికల బోర్డులు ఏర్పాటు చేసిన ఎస్ఐ

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** జనగామసూర్యపేట రహదారిపై ప్రమాదాల నివారణ బోర్డులను ఎస్ఐ సృజన్ కుమార్ ఆధ్వర్యంలో కామారెడ్డి గూడెం సమీపంలోని ఎంఎన్ఆర్ గార్డెన్స్ వద్ద చింత బావితండా గొల్లపల్లి ఎక్స్‌రోడ్ వద్ద ప్రమాదాల నివారణ బోర్డులను ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ మసూద్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా టాపర్లను అభినందించిన కలెక్టర్

### ఎస్ఎస్‌సీ టాపర్‌కు బహుమానంగా సైకిల్ అందజేత




**ప్రజాపక్షం/కొడకండ్ల:** 2025 విద్యా సంవత్సరంలో ఇంటర్, ఎస్ఎస్‌సీ ఫలితాలలో జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం సాధించిన కొడకండ్ల, గురుకుల విద్యార్థినులను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌లు అభినందించారు. ఎస్ఎస్‌సీలో ప్రభుత్వ విద్యా సంస్థల్లో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన బి నాగవైష్ణవి(583)కి సైకిల్‌ను కలెక్టర్ బహుకరించారు. ఎస్ఎస్‌సీ, ఇంటర్ రెండింటిలోను జిల్లాస్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు కైవసం చేసుకున్న కొడకండ్ల గురుకుల ప్రిన్సిపల్ తమ్మి దిలీప్ కుమార్, అధ్యాపక బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ విద్యావ్యవస్థలో విద్యాభ్యాసం జరుగుతుందన్న విషయాన్ని ఈ ఫలితాలు రుజువు చేస్తున్నాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈవో భోజన్న, వెల్ఫేర్ ఆఫీసర్స్ రవీందర్, విక్రమ్, డీఐఈవో జితేందర్‌రెడ్డి, జిల్లా స్థాయి అధికారులు, ఉపాధ్యాయులు ఉమామహేశ్వరి, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల అద్భుత కార్యక్రమం

సిద్దిపేట జిల్లా వ్యవసాయాధికారి రాధిక

**ప్రజాపక్షం/గజ్వేల్ :** ప్రభుత్వం చేపట్టిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అద్భుత కార్యక్రమం కాగా, ఈ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి రాధిక, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరి మల్లారెడ్డి, గజ్వేల్ ఏడిఏ బాబు నాయక్, వ్యవసాయ శాస్త్రవేత్తలు శ్వేత, సతీష్ పేర్కొన్నారు. బుధవారం అక్కారంలో జరిగిన రైతు అవగాహన సదస్సుకు వారు హాజరై ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తుండగా, అన్నదాతను ఆర్థికంగా తీర్చిదిద్దాలన్నదే ముఖ్య లక్ష్యమని స్పష్టం చేశారు. ముఖ్యంగా రైతులు భూసార పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ఎరువులు, క్రిమిసంహారక మందుల వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. అలాగే పంట మార్పిడితో సుస్థిర వ్యవసాయాన్ని చేపట్టాలని, భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకొని తక్కువ నీటి వినియోగంతో పండే పంటలపై దృష్టి సారించాలని తెలిపారు. నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడాలని, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ విస్తృతంగా మొక్కలు నాటాలని ఆకాంక్షించారు. అయితే క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారానికి రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం సత్ఫలితాలిస్తుందని ఆకాంక్షించారు. రైతులు బలోపేతం చేయడం లక్ష్యంగా ప్రభుత్వం అందుబాటులోకి తెస్తున్న శాస్త్రీయ, అధునాతన వ్యవసాయ విధానాన్ని ఆచరించి వ్యవసాయ విధానాలను మెరుగుపరచుకోవాలని కోరారు. అయితే వ్యవసాయ రంగాన్ని ఆధునికరించేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టగా, అధిక దిగుబడి, పంటల నాణ్యత, స్థిరత్వం సాధ్యపడుతుందని చెప్పారు. భూసారాన్ని దృష్టిలో పెట్టుకొని శాస్త్రవేత్తలు పంటల ఎంపిక,



సేంద్రియ వ్యవసాంయ, తెగుళ్ల నిర్మూలన, నీటి నిర్వహణ తదితర అంశాలపై చైతన్యం చేస్తారని అన్నారు. అంతేకాకుండా వ్యవసాయ నిపుణులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు తమ పరిశోధనా ఫలాలను రైతు ముగింట్లో ఉంచుతున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి నాగరాజు, ప్యాక్స్ మాజీ చైర్మన్ వెంకట్ నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కరుణాకర్ రెడ్డి, నర్సింహారెడ్డి, యాదగిరి, మాజీ సర్పంచ్ లక్ష్మణ్, నాయకులు అజ్గర్, శ్రీనివాస్ రెడ్డి, రమేష్ గౌడ్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహప్రతిష్ఠ ఆహ్వానపత్రిక అందజేత



**ప్రజాపక్షం/శివ్వంపేట :** మండలంలోని గూడురు గ్రామంలోని శ్రీగురుపీఠంలో జూన్ 5న నిర్వహించే శ్రీదత్తాత్రేయమహాస్వామి, శ్రీషిరిడిసాయినాథ విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమానికి హాజరు కావాలని బర్దీపూర్ ఆశ్రమ పీఠాధిపతి శ్రీదత్తగిరిమహారాజ్‌కు శ్రీగురుపీఠం ఛైర్మన్ శివకుమార్‌గౌడ్ ఆహ్వానపత్రిక అందజేశారు. తప్పకుండా వస్తానని అదే విధంగా 70మంది శిక్షణ పొందుతున్న వేద విద్యార్థులను తీసుకువస్తానని చెప్పి ఆశీర్వదించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీగురుపీఠం ట్రస్టు సభ్యులు రాజ్యం భిక్షపతి, కార్యవర్గ సభ్యులు లిఖిత, రాజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కన్యక పరమేశ్వరి జయంతోత్సవంలో పైజల హరికృష్ణ



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** సిద్దిపేట పట్టణంలోని ఆర్యవైశ్య భవనంలో బుధవారం నిర్వహించిన శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి జయంతోత్సవం వేడుకల్లో సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జ్ పైజల హరికృష్ణ పాల్గోన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాసవి మాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గంప మహేందర్,సాయిప్రతాప్,జనార్దన్‌రెడ్డి,ప్రవీణ్‌రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణానికి తూంకుంట నర్సారెడ్డి శంకుస్థాపన



**ప్రజాపక్షం/గజ్వేల్ :** గజ్వేల్ మున్సిపల్ అభివృద్ధికి పెద్దపీట వేస్తూ సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో అవసరమైన నిధులు సాధిస్తున్నట్లు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం గజ్వేల్ లోని ఢిల్లీ వాలా హోటల్ సమీపంలో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గజ్వేల్ ఎమ్మెల్యే కెసిఆర్ పేద ప్రజలను కలవడం కష్టంగా మారిందని, దీంతో అసంపూర్తి దశలో నిలిచిపోయిన అభివృద్ధి పనులపై దృష్టి సారిస్తున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేస్తుండగా, త్వరలోనే రేషన్ కార్డులు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. లాటరీ పద్ధతిన ఎంపిక చేసిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు అంశాన్ని కలెక్టర్ దృష్టికి తేనున్నట్లు చెప్పారు. గజ్వేల్ ఎమ్మెల్యే కెసిఆర్ సహకరించనప్పటికీ ప్రభుత్వ అనుమతితో పెండింగ్ లో ఉన్న 800లకు పైగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసినట్లు గుర్తు చేశారు. గజ్వేల్ ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారానికి తన వంతు పూర్తి సహకారం ఉంటుందని, అసంపూర్తి దశలో ఉన్న పనుల కోసం నిధుల మంజూరీకి ప్రతిపాదనలు సిద్ధం చేసి సీఎం రేవంత్ రెడ్డికి దృష్టికి తెచ్చినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు మొనగారి రాజు, రాములు గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కరుణాకర్ రెడ్డి, నర్సింహారెడ్డి, యాదగిరి, నేతలు సుఖేందర్ రెడ్డి, సుభాష్ చంద్రబోస్, రామచంద్ర చారి, జంగం రమేష్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, సబ్బని నరేష్, అజ్గర్, చెప్పాల శేఖర్, సురేష్, ఎక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అవగాహన సదస్సు

-జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య



**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి:** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ,రాష్ట్ర న్యాయ సేవాదికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మేన్ ,జిల్లా ప్రదాన న్యాయమూర్తి జి. భవాని చంద్ర ఆదేశాల ప్రకారం బుదవారం నాడు బాలసదన్ నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య మాట్లాడుతూ పిల్లలకు అన్ని చట్టలపైనా అవగాహనా ఉండాలన్నారు. అందరు క్రమశిక్షణగా ఉండాలన్నారు. పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. అదే విధంగా వారి యొక్క బాగోగులను కూడా చూడాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ద వహించాలన్నారు. మంచి చదువులు చదవి ఉన్నత ఎదుగుదల ఎదగాలన్నారు. విద్యార్థులకు ,ఉపాద్యాయులు న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం కోరినచో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంసంగారెడ్డి ని సంప్రదించాలని తెలిపారు.

## లోక్ ఆదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

సీనియర్ సివిల్ జడ్జీ జి.కవిత దేవి




**ప్రజాపక్షం /సంగారెడ్డి ప్రతినిధి:** లోక్ ఆదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జీ జి.కవిత దేవి తెలిపారు. వచ్చే నెల 14న జరగనున్న జాతీయ లోక్ ఆదాలత్‌ను పురస్కరించుకొని జహీరాబాద్ కోర్టులో ఆవరణలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీనియర్ జడ్జీ మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి. కవిత దేవి మాట్లాడారు. న్యాయమూర్తి మాట్లాడుతూ రాజీ మార్గం ద్వారా రాజీ పడదగ్గ కేసులను పరిష్కారం చేసుకోవాలని సూచించారు. మీడియా ప్రతినిదులందరు లోక్ ఆదాలత్ పై విస్తృత ప్రచారం చేయాలని తెలిపారు. లోక్ ఆదాలత్ లోకేసు రాజీ చేసుకోవడం ద్వారా సమయాన్ని ,డబ్బును ఆదాచేసుకున్నవారవుతారన్నారు. బాదితులు కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. లోక్ ఆదాలత్ పై ఏ సమాచారం గురించి తెలుసుకోవాలనుకున్న స్థానిక తహసీల్దార్ కార్యాలయం గాని న్యాయవాదులను గాని పోలీస్ ఉన్నతాధికారులు గాని మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కార్యాలయంను గాని సంప్రదించాలని తెలిపారు.

## ఘనంగా వాసవి కన్యకాపరమేశ్వరి జయంతి వేడుకలు

పసుపు కొమ్ములతో వాసవి మాతకు అభిషేకం



**ప్రజాపక్షం/గజ్వేల్:** గజ్వేల్ శ్రీ సీతారామ ఉమామహేశ్వర క్షేత్ర సమీపంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో బుధవారం శ్రీ వాసవి మాత జయంతి వేడుకలు గజ్వేల్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పసుపు కొమ్ములతో అభిషేకం చేశారు. అలాగే సామూహిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి పారాయణం, కుంకుమార్చన, వాసవి మాత కీర్తనలు, భజనలు నిర్వహించి శ్రీ కన్యకా పరమేశ్వరి మాతను ప్రత్యేకంగా పూజించారు. అనంతరం ఆర్యవైశ్య మహాసభ గజ్వేల్ మండల గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ నూతన కమిటీ కార్యవర్గం సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం వైభవంగా జరిగింది.

## నేడు ఆర్.వెంకటాపూర్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం

**ప్రజాపక్షం/రామాయంపేట:** ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వ్యవస్థాపకులు శ్రీజీన్ హెన్రీడునెంట్ జన్మదినాన్ని వరల్డ్ రెడ్‌క్రాస్ దినోత్సవంగా పిలుస్తారని (ఆన్‌సైడ్ ఆఫ్‌ది హ్యుమానిటి) ఆయన జన్మదినం సందర్భంగా రెడ్‌క్రాస్ అద్వర్యంలో మండలంలోని ఆర్.వెంకటాపూర్ గ్రామంలో ఉచితి మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు జిల్లా చైర్మేన్ ఏలేటి రాజశేఖర్‌రెడ్డి, కార్యదర్శి సుబాష్ చంద్రబోస్, కోశాదికారి డిజి శ్రీనివాసశర్మలు బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇండియన్ రెడ్‌క్రాస్ పక్షాన గ్రామంలోని పంచాయతి కార్యాలయం వద్ద ఉదయం 9.30 గంటల నుండి మద్యాహ్నం 1.30 గంటల వరకు వైద్య శిబిరం కొనసాగుతుందన్నారు. హైద్రాబాద్ మల్లారెడ్డి ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత పరీక్షలతో పాటు మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈసదవకాశాన్ని చుట్టుపక్కల గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## భారత్ సైన్యానికి సెల్యూట్

-మండల బిజెపి అధ్యక్షుడు తూర్పు వెంకటేశం

**ప్రజాపక్షం/కొండాపూర్ :** ఆపరేషన్ సింధూర్‌తో పౌర సమాజానికి ఇబ్బందులు కలగకుండా పాకిస్తాన్‌కు ప్రధాని నరేంద్రమోడి సరైన గుణపాఠం చెబుతున్నారని కొండాపూర్ మండల బిజేపి అద్యక్షుడు తూర్పు వెంకటేశం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్రమోడీ ఆద్వర్యంలో భారత త్రివిధ ధళాలు పాక్ సైన్యానికి ,ఉగ్రవాదులపై దాడులు చేసి సరైన రీతిలో బుద్ధి చెప్పుతున్నారని ఆయన కొనియాడారు. ఆపరేషన్ సింధూర్ పేరుతో జైషే మహ్మమద్ తీవ్ర వాదులకు దీటుగా పోరాటం చేస్తూ వారికి గుణపాఠం చెప్పడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

## మారేపల్లిలో శ్రీ లక్ష్మి నారాయణ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు



**ప్రజాపక్షం /సంగారెడ్డి ప్రతినిధి:** కొండాపూర్ మండల పరిధిలోని మారేపల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మి నారాయణ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా నేడు శ్రీ లక్ష్మి నారాయణ స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామి వారి కళ్యాణంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ చింత సాయినాథ్, పాల్గొని మొక్కులు తీర్చుకొని తీర్థప్రసాదాలు అందుకున్నారు. చిన్నారులు, నృత్యాలు చేసి భక్తిని చాటుకున్నారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని మొక్కులు తీర్చుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# భారత సైన్యాన్ని చూసి గర్వపడుతున్న

### - ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

**ప్రజాపక్షం /సంగారెడ్డి ప్రతినిధిః:** భారత దేశంలో ఉగ్రవాదానికి స్థానం లేదని సంగారెడ్డి శాసన సభ్యులు చింత ప్రభాకర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పాకిస్తాన్ లోని ఉగ్రవాదుల స్థావరాలు లక్ష్యంగా చేసుకొని జరిగిన ఆపరేషన్ సింధూర్ ను ప్రశింసించారు. ఉగ్రవాదం అంతం కావాల్సిందే అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు భారత సైన్యానిక అండగా ఉండాలన్నారు.

# కొండాపూర్‌లో ఘనంగ బీరప్ప జాతర మహోత్సవం

### - ప్రత్యేక పూజలు నిర్వహించిన టిజిఐఐసి చైర్మేన్ నిర్మలా జగ్గారెడ్డి

**ప్రజాపక్షం /కొండాపూర్ :** మండల కేంద్రమైన కొండాపూర్ గ్రామంలో బుదవారం బీరప్ప జాతర మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ ఉత్సవాలకు టిజిఐ



ఐసి చైర్మేన్ నిర్మలా జగ్గారెడ్డి పాల్గొని స్వామి వారిని దర్శిచుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఉత్సవాలలో చైర్మన్ తో పాటు ఆత్మ కమిటీ చైర్మేన్ వై.ప్రభు పివిసిఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపిటిసి నరసింహ రెడ్డి గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఆటోబోల్తా ముగ్గురికి గాయలు

**ప్రజాపక్షం/రేగోడు:** రేగోడు మండల ఆర్ ఇటిక్యాల లో బధవారం ఆటోబోల్తా పడి ముగ్గురికి గాయాలు జరిగాయి రేగోడు నుండి ఆర్ ఇటిక్యాలవెళుతున్న ఆటో అదుపు తప్పి బోల్తా పడింది అందులో ప్రయాణిస్తున్న ఆర్ ఇటిక్యాల గ్రామనికి చెందిన బాలయ్య శాంతయ్య కృష్ణ లకుగాయ కాగా రేగోడు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేశారు.

# పట్టే పోలం తండాలో వాంతులు విరోచనాలు

**ప్రజాపక్షం/రేగోడు:** రేగోడు మండలం లోని పట్టా పొలం తండాకు చెందిన పలువురికి వాంతులు విరోచనాలతో బుధా వారం రేగోడు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు పట్టా పొలం తండా లో దసరా పండుగ జరుపుకున్నిరని ఫుడ్ పాయిజన్ వల్లే వాంతులు విరోచనాలు జరిగి ఉంటాయని ఆసుపత్రి సిబ్బంది తెలిపారు వాంతులు వేరే ఛానల్ వారికి ప్రథమ చికిత్స చేసి పంపించామని అన్నారు, జెమినీబాయి లక్ష్మ బాయి పలువురికి వాంతులు విరోచనాలు జరిగాయని వీరు అంతా ఒకే కుటుంబాని చెందిన కావడం తో ఫుడ్ పాయిజన్ జరిగి ఉండోచ్చని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో కాంగ్రెస్ సర్కార్ విఫలం

### - మాజీ మంత్రి హరీష్‌రావు



**195 లబ్దిదారులకు 43లక్షల సిఎంఆర్‌ఎప్ చెక్కుల పంపిణీ చేసిన మాజీ మం త్రి హరీష్‌రావు**

**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వద్ల కొనుగోళ్లలో పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపించారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట కొనే దిక్కులేక అన్నదాతలు ఆవేదన చెందుతున్నారన్నారు. మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్లు రైతుల పరిస్థితి తయారైందిన మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా ఇర్కోడ్ ఐకెపిసెంటర్‌లో వర్షానికి తడిసి, మొలకెత్తిన ధాన్యంను మాజీ మంత్రి హరీష్‌రావు పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి ఎక్కడ అప్పులు పుట్టడం లేదని, రాష్ట్రం దివాళ అంచున ఉందని మాట్లాడటం సమంజసం కాదని, సిఎంగా రేవంత్‌రెడ్డి ఫెయిల్ అయ్యారన్నారు. హైదరాబాద్‌లో కూర్చోని సిఎం రోజు అందాల పోటీలపై సిఎం రేవంత్‌రెడ్డి సమీక్షలు చేస్తున్నారన్నారు. అప్పులు తెచ్చి పంటలు పండిస్తే రైతులు కొనే దిక్కుతోచనిస్థితిలో ఉన్నారన్నారు. కెసిఆర్ హయాంలో వడ్ల కొనుగోళ్లలో ఇంత ఆలస్యం ఎప్పుడు కాలేదన్నారు. ప్రభుత్వం రైతుల నుండి తరుగుపేరిట ఐదుకేజీల వడ్లు కట్ చేస్తున్నారన్నారు. మొలకేత్తిన కూడ ఎవ్వరు కొనడం లేదన్నారు. రెవెన్యూ అధికారులు ఏం చేస్తున్నారని, కొనుగోలు కేంద్రాల్లో తిరుగాలన్నారు.ఆకాల వర్షంతో పంట దెబ్బ తిన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. రేవంత్‌రెడ్డి ఎక్కె విమానం. దిగి విమానం తప్ప ఇప్పటికి 43 సార్లు ఢిల్లీ వెళ్లి ఏం సాధించారన్నారు. మంత్రులు గాలిమోటర్ల ప్రయాణం తప్పా ప్రజలకు చేసింది ఏమిలేదన్నారు. రాష్ట్రంలో సిద్దిపేట నియోజక వర్గంలో అత్యధిక చెక్కులు అందించినట్లు మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో సర్కార్ ఆసుపత్రులపై నమ్మకం ఉండేదని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులు, వైద్యులు అందటం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఆరోగ్యాన్ని పట్టించుకోవటంలేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం నేను పోతా సర్కార్ ఆసుపత్రి అంటే కాంగ్రెస్ హయాంలో నేను పోను సర్కార్ దవఖానకు అనే పరిస్థితి దాపురించిందన్నారు. రేవంత్‌రెడ్డి మాటలు మాటలు మారేడు, చేతలు మాత్రం జానేడు మాత్రమే అన్నారన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చేవరకు ఒక మాట, వచ్చిన తర్వాత మరోక మాట్లాడుతున్నారని విమర్శించారు. సిద్దిపేట అభివృద్ధి పనులను ఆడ్డుకుంటున్నారని, మీ ఆశీర్వాదంతో ఎంత దూరం పోయిన అభివృద్ధి కోసం పోరాడుతానని హరీష్‌రావు స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, మాజీ సుడా చైర్మన్ రవీందర్‌రెడ్డి, రాధకిషన్‌శర్మ,శ్రీహరి, మొయిజ్, పాల సాయిరాం,కోల రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# అటో కార్మికులకు భృతి వెంటనే అములు చేయాలి

### బిఆర్ఎస్ అధికార ప్రతినిధి ఐలేని మల్లికార్జున్‌రెడ్డి

**ప్రజాపక్షం / హుస్నాబాద్,:** తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం అమలు చేసిన మహాలక్ష్మి పథకంతో అటో కార్మికల జీవితాలు బజారున పడ్డాయని వెంటనే కాంగ్రెస్ య ప్రభుత్వం అటో కార్మికుల ఏటా 12 వేల అర్థిక సహయం ప్రకటించి నేటికి 18 నెల్లు గడిచిన హామీనీ అమలు చేయలేదని వెంటనే అమలు చేసి వారి కుటుంబాలను అండగా ఉండాలని భారతరాష్ట్ర సమితి అధికారప్రతినిధి ఐలేని మల్లికార్జున్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట అటో యునియన్ జే ఏ సి అధ్వర్యంలో చేపట్టిన అటో కార్మికుల సమస్యలను పరిస్కారం చేయాలని డిమాండ్ చేస్తు చేపట్టిన ర్యాలీ బుధవారం హుస్నాబాద్‌కు వచ్చిన సందర్భంగా వారి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మల్లికార్జున్‌రెడి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి మహిళల కోసం అమలు చేసిన మహాలక్ష్మి పథకం అమలు చేసినప్పుడు నిత్యం అటో నడుపుకుని కుటుంబాలను పోశించుకుంటుటన్న మా జీవితాలను ఉపాధి కల్పించాలని కోరగా ప్రభుత్వం స్పందించి అటో కార్మకులకు ఏటా 12 వేల అర్థిక సహయం ఇస్తామని మాట ఇచ్చిన నేటి 18 నెల్లు గడుస్తున్న నేటికి అమలు చేయలేదని వేంటనే అమలు చేసి వారిని అదుకొవాలని అయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం అటో కార్మికుల హామీని అమలు చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేపట్టి తీరుతామమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జే ఏ సీ అధ్యక్షుడు రవికుమార్, హుస్నాబద్ అటో అధ్యక్షుడు సావుల శ్రీనివాస్, మరియు యునియన్ సభ్యులు వేంకటేశ్ , అక్బర్, ఐలయ్య, తిరుపతి, రవిపయాజ్, మహెశ్, రాజు కిట్టు, తిరుపతి లు పాల్గోన్నారు.,

# వాసవి జయంతి ఉత్సవంలో పాల్గొనడం అదృష్టం

### డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి



**ప్రజాపక్షం/గజ్వేల్:** సకల గుణ సంపన్నులు ఆర్యవైశ్యులు కాగా, ధర్మబద్ధమైన వ్యాపారం వారికే సాధ్యమని ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి, డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు జగ్గయ్యగారి శేఖర్ గుప్త, పట్టణ శాఖ అధ్యక్షులు అత్తెల్లి శ్రీనివాస్ గుప్త ప్రమాణ స్వీకార మహోత్సవానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్లు రాజమౌళి గుప్త, గాడిపల్లి భాస్కర్, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శి గంప శ్రీనివాస్ గుప్త, జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు తడకమడ్ల ఆంజనేయులు గుప్త, మాజీ అధ్యక్షులు కాచం నవీన్ గుప్త, ప్రధాన కార్యదర్శి హరినాథ్ గుప్త హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ వాసవి మాత జయంతి ఉత్సవాల్లో పాల్గొనడం అదృష్టమని అన్నారు. పేద ఆర్యవైశ్యుల ఆర్థికాభివృద్ధికి, అలాగే సేవా భావం కలిగిన అధ్యక్షులు శేఖర్ గుప్త, అత్తెల్లి శ్రీనివాస్ గుప్తలకు తన సంపూర్ణ సహకారం ఉంటుందని అన్నారు. అయితే వారు సంపాదించిన డబ్బులో కొంత దానధర్మాలు, సేవా కార్యక్రమాలు చేసి శ్రీ వాసవి మాత ఆశీస్సులు పొందుతుండగా, తనకు ఆర్యవైశ్యులు మద్దతుగా, అండగా నిలుస్తున్నట్లు పేర్కొన్నారు. నాచగిరి ఆర్యవైశ్య సత్ర నిర్మాణానికి తన సహకారం అం దించగా, తనపై ఎప్పుడూ అదే ప్రేమ, మద్దతు ఉండాలని పేర్కొంటూ అనునిత్యం వారి కష్టసుఖాలలో తాను భాగస్వామి కానున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఉప్పల శ్రీనివాస్, మహంకాళి శ్రీనివాస్ గుప్త, కరుణాకర్ రెడ్డి, నర్సింహారెడ్డి, నాచగిరి నిత్యాన్నదాన సత్ర చైర్మన్ కొమురవెల్లి శంకరయ్య గుప్త, ట్రస్ట్ బోర్డు మాజీ డైరెక్టర్ సత్యనారాయణ గుప్త, కిరాణా వర్తక సంఘం అధ్యక్షుడు సిద్ధి బిక్షపతి గుప్త తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత, ఊరడమ్మ విగ్రహాల ప్రతిస్తాపనలో సెట్వీన్ చైర్మన్



**ప్రజాపక్షం /సంగారెడ్డి ప్రతినిధి:** జహిరాబాద్ నియోజకవర్గం కోహీర్ మండలంలోని చింతల్ ఘట్ గ్రామంలో మంగళవారం శ్రీ దుర్గామాత ఊరడమ్మల విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ప్రత్యేక పూజలు జరిపి ద్వజస్థంబం స్థాపన చేసారు. కార్యక్రమంలో పాల్గొన తెలంగాణ రాష్ట్ర సెట్వీన్ కార్పొరేషన్ చైర్మన్ యస్ గిరిదర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ సిద్దం ఉజ్వల్ రెడ్డిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కార్యక్రమ నిర్వాహకులు వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. భక్తులు, పెద్ద సంఖ్యలో తరలివచ్చి దర్శనం చేసుకున్నారు. వారికి తీర్థ ప్రసాదాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ ముబీన్ ,కోహీర్, మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు రాంలింగారెడ్డి, జహీరాబాద్, మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు నర్సింహారెడ్డి, మాజీ ఎంపిటీసి మల్లన్న పాటిల్ ఆశ్విన్ పాటిల్ తదతరులు పాల్గొన్నారు.

# పేటలో ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు



**ప్రజాపక్షం /సదాశివపేట :** సదాశివపేటలో ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కన్యకాపరమేశ్వరి దేవాలయాన్ని శోభాయామానంగా అలంకరించారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ను శాలువాతో సన్మానించారు. వాసవి మాత ఆర్యవైశ్యులకే కాకుండా అందరికి ఆరాధ్య దేవత అని ఎమ్మెల్యే కొనియాడారు. ఈ కార్యక్రమంలో శివరాజ్ పాటిల్, కాసాల బుచ్చిరెడ్డి,చింతగోపాల్, అంజయ్య, ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

# నీటి కొరత తీర్చేందుకు నిధులు మంజూరు

### మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కోమ్మాలు నాయక్

**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబాద్ జిల్లా గూడూరు గ్రామ ప్రజల నీటి కోరతను తీర్చేందుకు మానుకోట శాపన సభ్యులు డాక్టర్ భూక్య మురళినాయక్ 20 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగింది. అందుకు సంబంధించి బుధవారం మహబూబాబాద్ జిల్లా గూడూరు గ్రామపంచాయతీ పరిధిలోని నల్లాల బావి వద్ద ఎంపీడీవో ఎమ్మార్వో గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి నెక్కొండ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్‌రెడ్డి లు కోబ్బ రికాయ కోట్టి ప్రారంభించడం జరిగింది .గూడూరు మండల కేంద్రంలోని వాటర్ సమస్య రాకుండా 20 లక్షలతో చేపట్టిన పైపులను బోంబాయి కుంట నుండి నెక్కొండ రోడ్డు వరకు నీటి సమస్య లేకుండా 20 లక్షలతో ఈ అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందిఎమ్మెల్యే సహకారంతో జిల్లా కార్యదర్శి కోమ్మాలు నాయక్ చోరువుతో ఈ నిధులు మంజూరు చేమడం జరిగిందని నిరందరం గూడూరు గ్రామ పంచాయితీ కోరకు అహర్నిశలు కృషి చేస్తున్న జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి కోమ్మాలు నాయక్ మండల నాయకులుకు అందరికీ ఆదర్శంగా మారారు ఈసందర్బంగా కోమ్మాలునాయక్ మాట్లాడుతూ ఈ వేసవికాలంలో గూడూరు గ్రామపంచాయతీ పరిధిలో ప్రజలు నీటి కోరుతతో ఇబ్బందుకు గురిక వద్దనే ఉద్దేశంతో ఎమ్మెల్యే సహకారంతో ఈ పనులు చేపట్టడం జరిగిందని త్వరలో పనులు పూర్తి చేసి గూడూరు గ్రామ పంచాయితీ ప్రజల నీటి నుంచి దాహ తీర్చేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు చిట్టె వెంకన్న మండల యూత్ అధ్యక్షుడు బోల్లి కోండ మధు జిల్లా సహాయ కార్యదర్శి అరేం వీరస్వామి ఎండి రసూల్ వల్లెపు నాగరాజు బుర్ర జోగయ్య సునిల్ తదితరులు పాల్గోన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలు శిక్ష

**ప్రజాపక్షం/ఎడపల్లి:**డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలు శిక్ష పడినట్లు ఎడపల్లి టౌన్ ఎస్ఐ వంశీ కృష్ణ రెడ్డి తెలిపారు. ఎడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గత నెల 14న నిర్వహించిన తనిఖీల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ లో పరిమితికి మించి మద్యం తాగి వాహనం నడపడంతో పట్టుబడిన ఎడపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష విధించారు. ఆ వ్యక్తిని స్థానిక పోలీసులు కోర్టులో హాజరు పర్చగా బోధన్ స్పెషల్ జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ స్టేట్ మేజిస్ట్రేట్ శేష తల్పసాయి రెండు రోజులు జైలు శిక్ష విధించారు. మద్యం తాగి వాహనాన్ని నడపడం చట్టరీత్యా నేరమని తాగి వాహనాలు నడపరాదని ఎస్సై వంశీ కృష్ణా రెడ్డి తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ప్రజాపక్షం/ఎడపల్లి:**సబ్ స్టేషన్లలో నెల వారి మరమ్మతుల కొరకు గాను నేడు ఎడపల్లి సబ్ డివిజన్ పరిధిలోని ఠాణాకలాన్ 33/11 కేవీ పరిధిలో గల గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో రెండు గంటల పాటు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఏఈ పేర్కొన్నారు. ఎడపల్లి మండలంలోని ఠాణాకలాన్ ఫీడర్ పరిధిలో గ్రామాల్లో నేటి ఉదయం 8నుంచి పది గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ వినియోగదారులు, పరిశ్రమ యాజమాన్యాలు సహకరించాలని కోరారు. ఉదయం 10 తరువాత విద్యుత్ సరఫరా ఉంటుందన్నారు. ప్రతి నెల విద్యుత్ మరమ్మతుల కొరకు విద్యుత్ సరఫరాను రెండు గంటల పాటు నిలిపివేయనున్నట్లు ఆయన తెలిపారు.

## కల్తీకల్లుపై అవగాహన సదస్సులు



**ప్రజాపక్షం/మాక్లూర్:**తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో బుధవారం ఉదయం మాక్లూర్, గుత్ప గ్రామాలలో, అలాగే సాయంత్రం మాణిక్‌బండార్, ఒడ్యాట్‌పల్లి గ్రామాలలో మాదకద్రవ్యాలు, కల్తీకల్లుపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ముందుగా మండల కేంద్రం మాక్లూర్‌లో ర్యాలీ చేపట్టారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా యార్కోటిక్స్ డిఎస్‌పి ఎన్.బుచ్చయ్య హాజరై ప్రసంగించారు. డ్రగ్స్, కల్తీకల్లు విషయంలో 1908కి సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. మహిళలు సైతం కల్తీకల్లుపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్, ఎంపిడిఒ లక్ష్మారెడ్డి, స్పెషల్ ఆఫీసర్,గ్రామకార్యదర్శులు గ్రామ సమాఖ్యమహిళా సభ్యులు, స్తానిక పోలీసు సిబ్బంది, ఆరోగ్య శాఖ సిబ్బంది, అంగన్‌వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరి సీతారామరాజుకు టియుసిఐ విప్లవ నివాళి



**ప్రజాపక్షం/నిజామాబాద్అర్బన్:**భారత స్వాతంత్ర్య ఉద్యమంలో మట్టి లాంటి మనుషులను మరఫిరంగులుగా చేసి బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని గడగడలాడించిన విప్లవ వీరుడు కామ్రేడ్ అల్లూరి సీతారామరాజు అని టియుసిఐ రాష్ట్ర అధ్యక్షులు వనమాల కృష్ణ అన్నారు. బుధవారం ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా కమిటి ఆధ్వర్యంలో కోటగల్లిలో అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతి సందర్భంగా అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అటవీ భూములపై ఆదివాసిలకే హక్కులు ఉండాలని, విదేశీ, పరాయి పెత్తనాలను ధిక్కరించిన ధీశాలి అన్నారు. ఆదివాసీ, గిరిజనుల హక్కులను కాలరాస్తున్న నేటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను అల్లూరి స్పూర్తితో ప్రతిఘటించాలన్నారు. దోపిడి పీడనలు లేని సమసమాజం కోసం, మతోన్మాదానికి, సామ్రాజ్యవాద పెట్టుబడిదారీ విధానాలకు వ్యతిరేకంగా పోరాడటమే అల్లూరికి మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. కార్యక్రమంలో టియుసిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సూర్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షులు ఎం. వెంకన్న, డి. రాజేశ్వర్, జిల్లా నాయకులు లింగం, లక్ష్మ ణ్, రాజేశ్వర్, లక్ష్మి నారాయణ, గంగాధర్, అన్వర్, మల్లేశ్, మోహన్, దేవిదాస్, విశ్వనాథ్, ధర్మపురి, రమేష్, మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

# కల్తీకల్లు తాగవద్దు.. ప్రాణాలమీదికి తెచ్చుకోవద్దు... డిఎస్‌పి




**ప్రజాపక్షం / నందిపేట్ :**నందిపేట్ మండలంలో పలు గ్రామాలలో ఆడ మగ తేడా లేకుండా సామాన్యులు కల్తీ కల్లు తాగి ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారని దీనిని తాగవద్దని తెలంగాణ రాష్ట్ర నార్కో టిక్ యాంటీ బ్యూరో డిఎస్‌పి శివం నాయుడు పిలుపునిచ్చారు. బుధవారం నందిపేట్, అయిలాపూర్, ఖుదావన్‌పూర్, డొంకేశ్వర్ గ్రామాలలో కల్తీ కల్లుపై అవగాహన సదస్సు జరిగింది. ఈ కల్తీ కల్లు వల్ల ఎన్నో అనర్థాలు వస్తాయని, అందరు గుర్తించాలని అన్నారు. దీని వల్ల ప్రాణాంతక వ్యాధులు వస్తాయని కుటుంబ సభ్యులు గుర్తించాలని చెప్పారు. ఇందులో వాడే అల్పజొలం మత్తు మందు కాస్త ఎక్కువ వాడిన ఆసుపత్రి పాలవుతున్నారని తెలుసుకోవాలన్నారు. ఈ కల్లు వల్ల నరాల బలహీనత, చిన్న వయసులో వృద్ధాప్యం వచ్చినట్టు కనిపిస్తారని నందిపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ప్రవీణ్ వివరించారు. నిజామాబాద్ ఎస్ఐ సింధు, నందిపేట్ ఎస్ఐ చిరంజీవి తమ ధోరణిలో కల్తీ కల్లు గురించి, అనర్థాల గురించి వివరించారు. ఈ సదస్సులో గ్రామ ప్రజలు, పెద్దలు పాల్గొన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆంధ్రనగర్‌లో విద్యుత్ భద్రత వారోత్సవాలు



**ప్రజాపక్షం/నందిపేట్:**జిల్లా వ్యాప్తంగా ఈనెల ఒకటి నుంచి విద్యుత్ భద్రత వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. బుధవారం నందిపేట్ మండలంలోని ఆంధ్రనగర్ గ్రామంలో ముగి ంపు ఉత్సవాలు జరిగాయి. వి ద్యుత్ పనులు చేసేటప్పుడు అం దరు తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్ఈ రవిందర్ ఎలక్ట్రీషియన్‌లకు సూచించారు. చాలా గ్రామాలలో విద్యుత్ పనులు చేసేవారు అశ్రద్ధ చేస్తారని, అది మంచిది కాదని, అధికారుల సూచనల మేరకు పనులు చేయాలని స్వంత నిర్ణయాలు తీసుకుంటే ప్రమాదాలు జరుగుతాయని గుర్తించాలన్నారు. కార్యక్రమానికి పలువురు రైతులు వచ్చారు. అధికారులు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో డిఈఈ శ్రీనివాస్, ఏడిఈ అశోక్, చంద్రశేఖర్, నందిపేట్, నవీపేట్, మాక్లూర్ మండల విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.

# 37స్కూళ్లకు కొత్త వంట పాత్రలు పంపిణీ



**ప్రజాపక్షం/ఎడపల్లి:**గవర్నమెంట్ స్కూళ్లలో మధ్యాహ్న భోజనం వండే కిచెన్లకు కొత్త సామాగ్రి వచ్చింది. ఏళ్ల తరబడి పాత వంట పాత్రల్లోనే వండుతుండటంతో అవి ఇప్పటికే అరిగిపోవడమేగాక సొట్లు పడ్డాయి. గిన్నెలు, గంజజులు పలుచగా ఉండటం వల్ల కూరలు, అన్నం మాడిపోతున్నాయి మిడ్ డే కార్మికులు చెప్పారు. అంతేగాక వాటిలో వండిన వంట కూడా రుచిగా ఉండటం లేదనే మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వహకులు చాలా కాలంగా చెప్తున్నారు. ఈ క్రమంలోనే నిజామాబాద్ జిల్లాలోని స్కూళ్లకు వంట పాత్రలు కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈక్రమంలో నిజామాబాద్ జిల్లాలో వంట పాత్ర కొనుగోలుకు టెండర్ నోటిఫికేషన్ ఇవ్వగా అవి ఇప్పుడు పంపిణికి సిద్ధమయ్యాయి. ఈ మేరకు నిజామాబాద్ జిల్లాలోని 983స్కూళ్లకు వంట పాత్రలు మంజూరు కాగా ఎడపల్లి ఎంఈఓ కార్యాలయం సిబ్బంది లిస్ట్ ఆధారంగా ఎడపల్లి మండలంలోని 37స్కూళ్లకు వంట పాత్రలను పంపిణీ చేశారు. ఇందులో అన్నం, కర్రీ, సాంబార్ వండటానికి పెద్ద గిన్నెలు, వడ్డించడానికి స్టీల్ బేసిన్లు, ఇంగ్రిడియెంట్స్ కు స్టీల్ కంటైనర్లు కర్రీ వడ్డించడానికి స్టీల్ బకెట్లు, అన్నం, కర్రీ వడ్డించడానికి స్టీల్ స్పూన్లు, అన్నం వడ్డించడానికి ఉపయోగించే కబ్ గిర్లు ఉన్నాయి.

## బాన్సువాడలో ఘనంగా వాసవీ మాత జన్మదినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/బాన్సువాడ:**బాన్సువాడ పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో బుధవారం ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో వాసవి మాత జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు శ్రీనివాస్ శర్మ వేద మంత్రోచ్చరణల మధ్య అమ్మవారికి కుంకుమార్చన, పంచామృతంతో అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ నాయకులు , ఆర్యవైశ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో భీమ్‌గల్ వాసులు

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:**భీమ్‌గల్ గ్రామం నుండి తిరుమల తిరుపతి దేవస్థానంలో భక్తులు బుధవారం శ్రీవారి సేవ కార్యక్రమానికి శ్రీవెంకటేశ్వర సేవ మండలి 7రోజుల స్లాట్ టీటీడీ నుండి పొంది వివిధ సేవ కార్యక్రమంలో డ్యూటీలు వేయటం జరిగిందని టీమ్ లీడర్ దప్పు దిలీప్ తెలిపారు. ఈ సేవ చేసుకునే అదృష్టం కలిగించినందుకు సంతోషిస్తున్నామని తెలిపారు. ఈ సేవా కార్యక్రమంలో శ్రీవారి సేవకులు బుర్ర శ్రీనివాస్‌గడ్, దుంపల నరేష్, సుఖేష్, మాముళ్ల శ్రీనివాస్, భూషణ్, శ్రీమాన్, కృష్ణ ఉన్నారు.

## డిఇఓకు సన్మానం



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :**రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అన్ని జిల్లాల విద్యాశాఖ అధికారులతో విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ యోగితారాణా ఆధ్వర్యంలో ఎంసిహెచ్ఆర్‌డిలో నిర్వహించిన మూడు రోజుల సమావేశంలో జిల్లా విద్యాధికారి అశోక్‌కుమార్, ట్రేనింగ్‌లో మూడు విభాగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి పురస్కారాలు అందుకున్న సందర్భంగాడిఇఓఅశోక్‌కుమార్‌ను ఆయన స్వగృహంలోబిసిటియు పక్షాన శాలువ పూలబుకెతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలోబిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్‌కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొట్టాల రామకృష్ణ, అసోసియేటెడ్ అధ్యక్షులు మోహన్, గౌరవ అధ్యక్షుడు, కోశాధికారి రాజు, గౌరవ సలహాదారులు రమణస్వామి, మాక్లూర్ మండల బిసిటియు అధ్యక్షులు గంగోనే సం జీవ్ పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన బస్సు.. వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/ఎడపల్లి:**ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనంను బస్సు ఢీ కొట్టిన ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్ర గాయాలై మృతి చెందిన ఘటన నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామ శివారులోని అలీసాగర్ లిఫ్ట్ వద్ద మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. నిజామాబాద్ నుంచి బోధన్ వైపు వెళ్తున్న ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఎడపల్లి నుంచి జాన్కంపేట్ వైపు వెళ్తున్న బైక్ ను ఢీ కొట్టడంతో బైక్ పై ఉన్న జాన్కంపేట్ గ్రామానికి చెందిన పిట్ల గంగాధర్(55) అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనలో గాయపడ్డ క్షతగాత్రున్ని హుటాహుటిన 108లో నిజామాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. ప్రమాదానికి కారణమైన లావణ్య ట్రావెల్స్ బస్సును పోలీస్ స్టేషన్ కు తరలించారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ‘ఆపరేషన్ సిందూర్’తో బదులిచ్చిన ఇండియన్ ఆర్మీ

## సిందూరాన్ని తొలగించిన ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించాలి

### బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** పహల్గాంలో ఉగ్రవాదులు చేసిన దాడితో భారతీయుల రక్తం మరిగిందని, భారతీయ మహిళల నుదుట సిందూరాన్ని తొలగించిన ఉగ్రవాదులకు ‘ఆపరేషన్ సిందూర్’ తో ఇండియన్ ఆర్మీ ధీటుగా బదులిచ్చిందని బిజెపి జిల్లా ప్రదాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఉగ్రమూకల పీచమనిచేలా భారత ఆర్మీ మెరుపు దాడులు చేయడాన్ని స్వాగతిస్తూ ఆపరేషన్ సిందూర్ దేశానికే గర్వకారణమన్నారు. ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించాలన్నారు. ఆపరేషన్ సింధూర్ పేరిట భారత్ ఆర్మీ చేపట్టిన మెరుపుదాడుల్లో విజయం సాధించిన నేపథ్యంలో బిజెపి జిల్లా శాఖ ఆద్వర్యంలో బుధవారం పట్టణంలోని మంచిర్యాల చౌరస్తాలోగల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పహల్గామ్ దాడి జరిగిన 15 రోజుల తర్వాత భారతదేశం ప్రతీకారం తీర్చుకుందన్నారు. ఆపరేషన్ సింధూర్ పరిపూర్ణంగా విజయం సాధిస్తుందన్నారు. బిజెపి మీడియా కన్వీనర్ కటకం లోకేష్, కార్పోరేటర్లు కొలగాని శ్రీనివాస్, బిజెపి నార్త్ జోన్ ప్రెసిడెంట్ పాదం శివ రాజ్, ఈస్ట్ ప్రెసిడెంట్ అవదుర్తి శ్రీనివాస్, చిట్టిబాబు, మాసం గణేష్, రాము బత్తిని మహేష్ గౌడ్, పైడి ప్రసాద్, ఆవునూరి భరత్, కొలిపాక అరవింద్, గడ్డం సందీప్, నిఖిల్, మధు తదితరులున్నారు.

## ఘనంగా ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవం



**ప్రజాపక్షం/ వేములవాడ :** వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలో ఎల్లమ్మ జాతరకు బుధవారం వేములవాడ బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ హరిచరణ్ రావు, సీనియర్ నాయకులు మ్యాకల రవి, ఆర్ సి రావు, హరికృష్ణ, కట్ట తిరుపతి, రాజిరెడ్డి, పరశురాములు, శ్రీనివాస్, రెడ్డవేని పరుశరాములు, బండారి శ్రీనివాస్, రవి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన



**ప్రజాపక్షం/ఇల్లందకుంట :** ఇల్లందకుంట మండలం బుజునూరు రైతువేదికలో వ్యవసాయ, ఉద్యానశాఖ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు ప్రక్రియ ప్రారంభించారు. అందులో భాగంగా ప్రతి రైతు తన ఆధార్ కార్డు, మొబైల్‌నెంబర్ తీసుకుని మండలంలోని రైతు వేదికలలో వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి నమోదు చేసుకోవాలని సూచించారు. పామాయిల్ ,ఇతర ఉద్యాన పంటలలో ఉన్న సబ్సిడీలపై డివిజన్ ఉద్యాన అధికారి మంజువాణి రైతులకు వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి సూర్యనారాయణ, వ్యవసాయ విస్తీర్ణ అధికారి రాకేష్, లోహియా ఎడబుల్ ఆయిల్ కంపెనీ అధికారి, రైతులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్‌లో వాసవీ మాత జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** దేశ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని సుల్తానాబాద్ పట్టణ ఆర్యవైశ్యులు వాసవి కన్యకా పరమేశ్వరి మాతను వేడుకున్నారు. ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవమైన వాసవి కన్యకా పరమేశ్వరి ఏడవ వార్షికోత్సవ వేడుకలు సుల్తానాబాద్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు ఉప్పర మల్యాల చంద్రశేఖర్ శర్మ ఆధ్వర్యంలో అర్చకులు రామయ్య, పోలాస అశోక్, సుబ్రమణ్యం, అంజు, ప్రత్యేక పూజలు చేశారు. గణేష్ పూజతో ప్రారంభం కాగా హోమం, కుంకుమ పూజలు, అమ్మవారికి పాలాభిషేకం, ఒడి బియ్యం, అమ్మవారి పల్లకి సేవ వేడుకలు ఘనంగా జరిగాయి. హోమం పూజ కార్యక్రమంలో వాసవి మాత దేవాలయం చైర్మన్ చకిలం మారుతి లతా, పట్టణ ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు కొమురవెల్లి రామ్మూర్తి సత్తెమ్మ, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొమురవెల్లి భాస్కర్ లక్ష్మి ,పట్టణ ఆర్యవైశ్య సంఘం మహిళా అధ్యక్షురాలు బాదం వాణి శంకర్ , కొల్లూరి జనార్ధన్ వసంత దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పెద్దపల్లి జిల్లా రైస్ మిల్లర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు నగునూరి అశోక్ కుమార్, మాదు రి ప్రసాద్, అయితు రమేష్ , ఆర్యవైశ్య సంఘం జిల్లా కార్యదర్శి అల్లంకి లింగమూర్తి, పల్లకిషన్, శివాలయం చైర్మన్ అల్లంకి సత్యనారాయణ, అల్లంకి నందన్న, కొమురవెల్లి (కేబి) శ్రీనివాస్, తోడుపునూరి రాజేంద్రప్రసాద్, పెద్దపల్లి జిల్లా ఆర్యవైశ్య యూత్ అధ్యక్షుడు పల్ల అనిల్, వాసవి క్లబ్ అధ్యక్షులు అల్లంకి హరీష్ , సిరిపురం రమేష్, పుల్లూరి రమేష్, రామిడి రవీందర్ పలువురు పాల్గొన్నారు.

## అకాల వర్షానికి తడిసిన వరి ధాన్యం పరిశీలన



**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ :** జగిత్యాల రూరల్ మండలంలోని ఎఎంసి చలిగల్, పిపిసి, మోరపల్లి పిపిసి జగిత్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి జగిత్యాల రూరల్ తహసీల్దార్ శ్రీనివాస్ తో కలిసి బుధవారం రోజున సందర్శించడం జరిగినది. ఈ సందర్భంగా జగిత్యాల పిఎసిఎస్ చైర్మన్ మాట్లాడుతూ మంగళవారం రోజున రాత్రి కురిసిన అకాల వర్షానికి తడిసిన వరి ధాన్యాన్ని పరిశీలించడం జరిగినదని, రైతులు ఎవరు కూడా అధైర్య పడవద్దని చెప్పడం జరిగినది. తూకం వేగవంతం చేయాలని కేంద్ర నిర్వాహకులకు సూచించారు. కొనుగోలు జరిగిన రైతుల యొక్క వివరాలు ట్యాబు నందు వెంటనే వారి యొక్క వివరాలు నమోదు చేయాలనీ అన్నారు. వారి వెంట అసిస్టెంట్ రిజిస్ట్రార్ సాయి కుమార్, సంఘ కార్యదర్శి గాజేంగి వేణు, సిబ్బంది అజయ్, కేంద్ర నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ డ్రగ్స్ నిర్మూలనకు కృషి చేయాలి



**ప్రజాపక్షం/చిగురుమామిడి :** సామాజిక బాధ్యతగా డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్రలో భాగంగా బుధవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలో రెండవ రోజు ముదిమాణిక్యం, రామంచ, చిన్న ముల్కనూర్, కొండాపూర్ గ్రామాలలో జేఏసీ, ఐకెపి మహిళా సంఘాల ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహించారు. తెలంగాణ సాంస్కృతిక కళాకారుల చైతన్య పాటల అనంతరం జేఏసీ బాధ్యులు ఈ గ్రామాలలో డ్రగ్స్ వల్ల జరిగే అనర్థాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గం కో ఆర్డినేటర్ ద్యాగల సారయ్య, కార్యదర్శి చెప్యాల ప్రకాష్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు పూదరి వేణుగోపాల్, మాజీ ఉపసర్పంచ్ సాంబారి బాబు, పెసరి రాజేశం, సిపిఐ మండల సహాయ కార్యదర్శి పూదరి వెంకటేష్, సుధాకర్ పటేల్, లోడీ సంస్థ ప్రతినిధులు ఉప్పుల కుమారస్వామి, గాండ్ల పద్మ, జేఏసీ బాధ్యులు డా.ఎదులపురం తిరుపతి, వేముల జగదీష్, తాళ్లపల్లి జగన్, తాళ్లపల్లి ప్రభాకర్, ఎర్ర కార్తీక్, సిసి గంప సంపత్, జగన్ గౌడ్, రమేష్, లక్ష్మారెడ్డి, అచ్చరవి, గాజుల శ్రీలక్ష్మి , అమృత వర్షిణి, పంచాయతీ కార్యదర్శి వేమునూరి సత్తయ్య, బుర్ర ప్రేమలత, తవటం సుజాత తదితరులున్నారు.

## అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ సీజ్

**ప్రజాపక్షం/గంగాధర :** మండలంలోని పోలీసులు బుధవారం ఉదయం పెట్రోలింగ్ చేస్తుండగా రామడుగు మండలం మోతె వాగు నుంచి ఇసుక నింపుకుని కురిక్యాల గ్రామానికి అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఇంచార్జి ఎస్సై స్వాతి తెలిపారు. అనుమతి పత్రాలు చూపించాలని అడగగా వారి వద్ద ఎలాంటి పత్రాలు చూపించకపోవడంతో ట్రాక్టర్ సీజ్ చేసి అక్రమ ఇసుక రవాణాతో సంబంధం ఉన్న నలుగురిని బైండోవర్ చేసినట్లు ఎస్సై స్వాతి తెలిపారు.



## వైభవంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/ముత్తారం :** శ్రీ వాసవి కన్యక పరమేశ్వరీ జయంతి సందర్భంగా ముత్తారం మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి ఆలయంలో సతీసమేతంగా కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారికి అంగరంగ వైభవంగా భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మండలంలోని ముత్తారం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వ వైద్యుడు అమరేందర్ రావు తో కలిసి ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు గడ్డం శ్రీధర్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు,మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ముత్తారం మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గడ్డం శ్రీధర్, మండల వైద్యాధికారి అమరేందర్ రావు,ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి అనంతుల సంతోష్, ఉపాధ్యక్షుడు లింగ ఉమా శంకర్, సభ్యులు ఎల్లంకి సత్యనారాయణ ,బీరవెల్లి మురళీధర్, మల్యాల వెంకట రాజం, కోటగిరి మారుతి, కోటగిరి అంజి ప్రసాద్, ఎల్లంకి రాజు, కోటగిరి సంతోష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ఏక్తాయాత్ర విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/గంగాధర :** కరీంనగర్‌లో ఈ నెల 22న నిర్వహిస్తున్న హిందూ ఏక్తాయాత్ర సంబంధిత పోస్టర్‌ను గంగాధర మండల బిజెపి శాఖ ఆద్వర్యంలో మండల కేంద్రంలో బుధవారం ఆవిష్కరించారు. మండలంలోని బిజెపి నాయకులు, కార్యకర్తలు, హిందువులు హిందూ ఏక్తాయాత్రలో అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి వైద రామానుజం, అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రావణ్ కుమార్, మండల అధ్యక్షుడు పంజాల ప్రశాంత్, కిసాన్‌మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు తూం నారాయణ, కోల అశోక్, దళిత మోర్చా జిల్లా ప్రతినిధి మల్యాల వినయ్ సాగర్, మండల ఉపాధ్యక్షుడు బొమ్మకంటి రాజిరెడ్డి, వొడ్నాల రాజు, ఆకుల మనోహర్, సర్వ శ్రీనివాస్, అర్ష రాజు, దాసరి ఆంజనేయులు, తాళ్ల రాజశేఖర్, గాలిపెల్లి శ్రీనివాస్, పరశురాములు, గుంట రమేష్, దయ్యాల ప్రణయ్, కడపల తిరుపతి, ముదం అనిల్, గుండా అఖిల్, ప్రశాంత్, చిందం ఆంజనేయులు, కట్ల శ్రీనివాస్ తదితరులున్నారు.

## కులగణనపై కేంద్రం నిర్ణయంపై బిసి సంఘం హర్షం



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** దేశవ్యాప్తంగా జనగణనతో పాటు సమగ్రకులగణ చేపట్టాలని కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్‌కు బిసి సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ శాలువా కప్పి స్వీట్ తినిపించి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం శ్రీధర్ మాట్లాడుతూ బిసి రిజర్వేషన్లు పెంచుతూ తెలంగాణ అసెంబ్లీ పంపిన బిల్లును కేంద్రం ఆమోదించేలా చొరవ చూపాలని ఆయనకు విజ్ఞప్తి చేశారు. కులగణనపై సానుకూల వైఖరి ఉంటే తెలంగాణ ప్రభుత్వం పంపిన 42 శాతం బిల్లును ఆమోదించి తమిళనాడు తరహాలో 9వ షెడ్యూల్‌లో చేర్చి చట్టరూపంలోకి తీసుకురావాలని కోరారు. దేశంలోని సామాజిక రిజర్వేషన్లపై విధించిన 50 శాతం పరిమితిని ఎత్తివేసేలా కేంద్రంలో ఓబిసిలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని కోరారు. దానికి సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండా అమలయ్యేలా చూస్తానని హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హామీ ఇచ్చారని పేర్కొన్నారు.